TIMES OF VARTHA (22-06-2025)1234567_times of varha main (13-2).qxd 6/22/2025 6:30 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ ఆదివారం, 22 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 329 పేజీలు 08 వెల : 6/-




## రూ.65 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం:
ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి రాయపోల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో రూ.65 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలలో నిర్మితమైన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన, అక్కడ చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికా హారంపై అంగన్వాడీ టీచర్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, 7వ తరగతి విద్యార్థులతో మౌలిక సదుపాయాలు, త్రాగు నీరు, మధ్యాహ్న భోజనం వంటి అంశాలపై చర్చించారు. తర్వాత గ్రామంలోని నూతన పీర్ల కొట్టాని కి శంకుస్థాపన చేశారు. అదే విధంగా కొత్తగా నిర్మించబోయే సీసీ రోడ్డు పనులకు కూడా భూమిపూజ నిర్వహించారు. హరిజనవాడకు వెళ్లే మార్గంలో నిర్మించిన బ్రిడ్జ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రజల సమస్యలపై స్పందించిన ఆయన, తక్షణమే సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఇసి శేఖర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంఖాల దాసు, మూర్తి జంగారెడ్డి, జావీద్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని యోగా ఏకం చేసింది

### యోగాతో శాంతి స్థిరత్వం
### ప్రపంచ దేశాలనూ కలిపింది



విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోడీ
విశాఖపట్టణం: పలు దిక్కుల పిక్కటిల్లే రీతిన ఉన్న ఘర్షణల కాలంలో యోగాచరణ, అభ్యాసం శాంతికి చక్కని మార్గదర్శకం ఇస్తుంది. భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రసరింపచేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో సాగరతీరంలో వెలిసిన విశాఖపట్టణం విస్తారిత బీచ్‌లో శనివారం జరిగిన రికార్డు స్థాయి యోగా ప్రదర్శనను ఉద్దేశించి ప్రధాని ఉద్వేగభరిత ప్రసంగం చేశా రు. ప్రపంచం అంతటా ఏదో విధమైన ఉద్రిక్తతలతో తల్లడిల్లుతోంది. ప్రాంతాలవారిగా అశాంతి, అస్థిరత చిచ్చు రగులుతోంది. ఈ దశలో యోగాతో సవ్యమైన ప్రశాంతికిదారి ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశా రు. మనిషి అంతర్గత ఆకాంక్షిత శాంతి వెల్లువెత్తి ప్రపం చ శాంతి విధానానికి దారితీయాల్సి ఉందని తెలిపారు. మానవాళికి అవసరం అయిన ప్రశాంతి మన యోగా దైనందిన ప్రక్రియతో ఉషోదయ వేళలో ఆరంభమవుతుందని, ఇది మన సాంప్రదాయక విశిష్టత అన్నారు. ఇప్పుడు మన ప్రపంచం ఎటు నుంచి ఎటుపోతున్నదనేది అందరికీ తెలిసిందే. కక్షలు కార్పణ్యాలతో అధోజగతి ప్రస్థానం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు అశాంతి అస్థిరతకు, దారితీస్తుంది. ఇప్పుడు మనకు దారి ఏది అనుకునే దశలో ఓ వెలుగు రేఖగా ఈ యోగా కళ్ల ముందు నిలుస్తోందని చెప్పారు. మనం కోల్పోయిన శాంతి తీరానికి ఇది చేరుస్తుందని స్పష్టం చేశారు. మనిషి కోరుకునే స్వచ్ఛమైన శ్వాస రేపటిపై ఆశ అంతా కూడా మన ఈ శ్వాస ధ్యానాల ప్రక్రియ యోగాపై ఆధారపడి ఉందన్నారు. సమతూకత పాటించడం సమస్తం కావడం యోగా కీలక నినాదం అన్నారు. ఇప్పటికైనా బాధాతప్త ప్రపంచం సరికొత్త మానవతా అధ్యాయం హ్యూమానిటి 2.0 కొసం ఈ యోగాను అలవర్చుకోవల్సి ఉందన్నారు. అశాంతికి మీటలు నొక్కడం కాదు, మానసిక ప్రశాంతతకు అవసరం అయిన బటన్ మన శ్వాసలోనే ఉందని గుర్తించాలని పిలుపు నిచ్చారు. మానవాళి మరో అధ్యాయానికి ఈ యోగా నాంది కావల్సి ఉందన్నారు.

### సరిహద్దులు లేని సరిగమ


యోగాకు సరిహద్దులు లేవు, భాష మతం, ఖండాలు దే శాల ఎల్లలు లేవు. ఏ మారుమూల ప్రాంతంలో అయినా ఎటువంటి దాడుల భయాలు లేకుండా ఈ ప్రక్రియకు దిగవచ్చు. మన స్వేచ్ఛానుసారం యోగా చేసుకోవచ్చు. ఈ క్రమంలో వ్యక్తి పొందే విజయం చివరికి శాంతి స్థాపనకు దారితీస్తుందన్నారు. వయో, పూర్వాశ్రమ ప్ర స్తుత పరిస్థితులకు అతీతంగా ఉండేదే సాగేదే యోగా అన్నారు. ఇప్పటి యోగా దినోత్సవానికి ఇతివృత్తం ప్రధానంగా వసుధైక కుటుంబం, అంటే ఒకే భూమి ఒకే ఆ రోగ్యం అనే అంతర్లీన సందేశం అన్నారు. ఇందులోని గూఢ సత్యం ఉందని చెప్పారు. ప్రతి వ్యక్తికి ఆరోగ్యం అవసరం, ఇది అనుసంధాన ప్రక్రియగానే సిద్ధిస్తుందన్నారు. యోగా అంటే ఆరోగ్యం, సక్రమ క్రమశిక్షణ, నేను నుంచి మనం వైపు తీసుకువెళ్లే డొంకదారులు లేని రాజమార్గం. అతి తక్కువ వ్యవధిలో అంటే 11 ఏండ్లలోనే ప్రపంచంలోని 175దేశాలు

మిగతా 4లో..

## 27న కృష్ణాబోర్డు భేటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
కృష్ణా నదీ జలా ల పంపిణీకి సంబంధించి తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ఈ నెల 27వ తేదీన ప్రత్యేకంగా సమావేశం కావాలని నిర్ణయించిం ది. హైదరాబాద్ జలసౌధ లోని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయంలో ఉదయం పదకొండు గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. ఇరు రాష్ట్రాల వానాకాలం పంటలకు అవసరమైన నీటి విడుదల అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఇరు రాష్ట్రాల నీటి వాటాలు, ప్రాజెక్టులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి అవసరాలు పోను సాగునీటికి ఏ రాష్ట్రానికి ఎంత కేటాయించాలనే అంశాలపై కెఆర్ఎంబి చర్చించనున్నది. ఈ మేరకు బోర్డు ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చింది. రెండు రాష్ట్రాల అధికారులు తమ తమ రాష్ట్రాల అవసరాలు, డిమాండ్లను ఈ సమావేశంలో బోర్డు ముందు ప్రతిపాదనలు పెట్టి చర్చించే అవకాశాలు ఉన్నాయి.

### బోర్డు ఉద్యోగుల అంశంపై..



ఈ సమావేశంలో బోర్డు ఉద్యోగులకు సంబందించిన ఇన్సెంటివ్ రద్దు, రికవరీ అంశాన్ని కూడా చర్చించనున్నది. వీటిపై కెఆర్ఎంబి తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బోర్డు ఉద్యోగులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కృష్ణా బోర్డు తీసుకున్న నిర్ణయానికి హైకోర్టు 2023 సంవత్సరంలో నిలుపుదలచేసింది. ఈ నేపథ్యంలోనే డివిజన్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌పై చర్చించేందుకు నిర్ణయించింది.



## ఎంఎల్ఎ కౌశిక్‌రెడ్డి అరెస్టు, బెయిల్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
క్వారీ యజమానిని బెదిరింపుల కేసులో అరెస్ట్ చేసిన కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ ఎంఎల్ఎ పాడి కౌశి క్ రెడ్డికి బెయిల్ మంజూరైంది. కౌశిక్‌రెడ్డి అరెస్టు, రిమాండ్, బెయిల్‌కు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం అర్ధరాత్రి హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కౌశిక్ రెడ్డిని పోలీసులు క్వారీ యజమానిని బెదిరించిన కేసులో అరెస్ట్ చేశా రు. హనుమకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్లో గత నెలలో స్టేషన్ ఘనపూర్ మాజీ ఎంపిపి కట్ట మనోజ్ రెడ్డి, అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎంఎల్ఎపై బెదిరింపులు, మోసం తదితర సెక్షన్‌ల కేసులు నమోదయ్యాయి. కమలాపూర్ ప్రాంతంలోని తన క్వారీ నడవనీయకుండా అడ్డుకొని, తనను బెదిరించి కౌశిక్‌రెడ్డి రూ.50 లక్షలు అడిగాడని, అతని బెదిరింపులకు భయపడి రూ.25 లక్షలు ఇచ్చినా మరో రూ.25 లక్షలు అడగడంతో తాను కేసు పెట్టినట్లు మనోజ్ రెడ్డి, అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ కేసు కొట్టివేయాలంటూ కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ ముందుకు సాగాలని ఆదేశిస్తూ ఎంఎల్ఎ వేసిన కేసును హైకోర్టు కొద్దిరోజుల క్రితం కొట్టివేసింది. ఈ క్రమంలో దుబాయ్ వెళుతున్న పాడి కౌశిక్ రెడ్డిని శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు అదుపులోకి తీసుకొని హనుమకొండకు తీసుకొని వచ్చారు. సుబేదారి పోలీస్టేషన్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి లో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కాజీపేటలోని రైల్వే కోర్టులో హాజరుపరిచారు. సుబేదారి సిఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు న్యా యమూర్తి ఎదుట ఎంఎల్ఎను హాజరుపరచి రిమాండ్ రిపోర్టు దాఖలు చేశారు. పాడి కౌశిక్ రెడ్డి తరఫున న్యాయవాదులు సహోదర రెడ్డి, వద్దిరాజు గణేష్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ నుం చి కొందరు న్యాయవాదులు కూడా వచ్చారు. ము ద్దాయి తరఫున బెయిల్ పిటిషన్‌పై న్యాయవాదుల వాదనలు రెండు గంటల పాటు వాదనలు కొనసాగాయి. అనంతరం బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించి కౌశిక్ రెడ్డికి 14 రోజులు రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా పోలీసులు ఎంఎల్‌ను ఖమ్మం జైలుకు తరలించేందుకు ఏర్పాటు చేశారు. అప్పటికే బిఆర్ఎస్ శ్రేణులు కాజీపేటలో రైల్వే కోర్టు ఆవరణకు పెద్ద ఎత్తున చేరుకొని

మిగతా 8లో..

## విద్యుత్ ఉద్యోగులకు 2శాతం డిఎ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ప్రజాభవన్‌లో విద్యుత్ ఉద్యోగులకు డిఎ ప్రకటించి ప్రసంగించారు. ఉద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని, ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతానికి డిఏ పెంచి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనసుతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పెంచిన డిఎ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్ల తోపాటు ఆర్టిజన్స్‌కు వర్తిస్తుందన్నారు. గతంలో 14.074శాతంగా ఉన్న డిఏ ను 16.018 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పెంచిన డిఎ ఈ ఏడాది జనవరి నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. పెంచిన డీఏతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల 11.193 కోట్ల రూపాయల భారం పడుతుందని తెలిపారు. అయినా ఉద్యోగుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అనివార్యం అయ్యిందన్నారు. గత ప్రభుత్వ కాలంలో 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల పీక్ డిమాండ్ రాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చిందని, అయినప్పటికీ ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఓ కుటుంబం మాదిరిగా శ్రమించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు.

మిగతా 8లో..

## కేంద్రానికి మెట్రో2 డిపిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్ 2 (బి) ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం శనివారం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన ఈ డిపిఆర్‌తో పాటు అవసరమైన అన్ని పత్రాలు కేంద్రానికి సమర్పించారు. ఫేజ్ 2 (బి)లో మొత్తం 86.1 కిలోమీటర్ల దూరం కలిగిన మూడు కా రిడార్లు ఉన్నాయి. మొత్తం ఖర్చు రూ. 19, 579 కోట్లుగా అంచనా వేశారు. ఆర్‌జిఐఎ (శంషాబాద్) నుండి భారత్ ఫ్యూచర్ సిటీ -39.6 కి.మీ (రూ.7,168 కోట్లు), జెబిఎస్ నుండి మేడ్చల్- 24.5 కి.మీ (రూ. 6,946 కో ట్లు), జెబిఎస్ నుండి షామీర్‌పేట్ -22 కి.మీ (రూ. 5,465 కోట్లు) గా ప్రతిపాదించారు. గతంలో పంపిన ఫేజ్ 2 (ఎ) (76.4 కి.మీ, ఐ దు కారిడార్లు) మాదిరిగానే, ఫేజ్ 2 (బి) ప్రా జెక్ట్‌ను కూడా కేంద్రం, తెలంగాణ ప్రభుత్వ సంయుక్త భాగస్వామ్య (జెవి) ప్రాజెక్టుగా అ భివృద్ధి చేయాలని ప్రతిపాదించారు.

**తెలంగాణ ప్రభుత్వం వాటా: రూ. 5,874 కోట్లు (30 శాతం)**

**కేంద్ర ప్రభుత్వం వాటా: రూ. 3,524 కోట్లు (18 శాతం)**

**అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుండి ఋణం: రూ.9,398 కోట్లు(48 శాతం)**

**పిపిపి భాగస్వామ్యం: రూ. 783 కోట్లు (4శాతం)**

TIMES OF VARTHA (22-06-2025)1234567_times of varha main (13-2).qxd 6/22/2025 6:30 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
22-06-2025


## తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా ఎన్టీఆర్ నిలుస్తారు : నన్నూరి నర్సిరెడ్డి

### ఎన్. టి ఆర్.ఆశయాలను సాధిద్దాం.: బక్కని నరసింహులు

### రాయనపేటలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగువారి గుండెల్లో నందమూరి తారక రామారావు చిరస్థాయిగా నిలుస్తారని తెలుగుదేశం అధికార ప్రతినిధి నన్నూరు నర్సిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని రాయనపేట గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని టిటిడి మెంబర్, తెలుగుదేశం జాతీయ ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రవేశం కల్పించడంతో పాటు ఎన్నో సంస్కరణలతో పరిపాలన కొనసాగించి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల కీర్తింప చేసిన మహానుభావుడని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసా గించాలని, ఊరూరా ఎన్టీఆర్ విగ్రహాలను ప్రతిష్టించాలని,అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు పద్మశ్రీ అవార్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించిన

### బోనకల్ విద్యుత్ శాఖ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫారంపై అధికలోడు ఉన్నందువలన నిత్యం వస్తున్న హెచ్ దగ్గలను రూపుమాపే విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారి దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ శాఖ వారు అందించి హెచ్చుతగ్గులు వచ్చే వినియోగదారులకు నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి వారి యొక్క సమస్యను పరిష్కరించిన క్రమంలో భాగంగా ఓసి కాలనీలో మెయిన్ రోడ్ సింగల్ ఫేస్ 25 కెవి నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను వైరా డివిజన్ డిఈ. బండి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు వారు మాట్లాడుతూ దీనితో రాబోయే కాలంలో ఆ ప్రాంత వాసులకు నాణ్యమైన విద్యుత్ అందించటమే విద్యుత్ శాఖ ఉంటుంది అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా సబ్ డివిజన్ ఏడిఈ. కిరణ్ కుమార్ , బోనకల్ ఏఈ. మనోహర్ ,లైన్ ఇన్స్పెక్టర్ . నరసింహారెడ్డి ఇతర విద్యుత్ శాఖ సిబ్బందితోపాటు అ ప్రాంత కాలనీవాసులు, గ్రామస్తులు పాల్గొని హర్షం వ్యక్తపరిచారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### గుడిమేట్ మహాదేవ్ స్వామీజీ



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం రోజు ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించినట్లు గుడి మేట్ మహాదేవ్ స్వామీజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వ హించి, యోగా గురువు బండి రాములు, మహాదేవ్ స్వామీజీ ఆధ్వర్యంలో డాక్టర్ రుక్మిణి యోగాసనాలు వేశారు. యోగ విశిష్టత, వజ్రాసనం, పద్మాసనం గురించి వివరించారు. వజ్రాసనంతో జీర్ణ సమస్యలు తొలుగు తాయన్నారు. పద్మాసనంతో వెన్నుముక, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.

## గౌరారం యువ క్రికెటర్ అరంగేట్రంలో అదుర్స్



టైమ్స్ ఆఫ్ వార్త- గాంధారి

గాంధారి మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన చాకలి శ్యామ్, ఇటీవల జరిగిన వన్ డే మ్యాచ్ సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శనతో అరంగేట్రం చేశాడు. కేవలం 78 బంతుల్లో 62 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. గతంలో కొన్ని ఆర్థిక మరియు వ్యక్తిగత ఇబ్బందుల కారణంగా క్రికెట్ అకాడమీలో శిక్షణను మధ్యలోనే ఆపవలసి వచ్చినప్పటికీ, శ్యామ్ పట్టుదలతో తిరిగి మైదానంలోకి అడుగు పెట్టాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తరఫున ఆడటమే తన లక్ష్యమని అతను పేర్కొన్నాడు. ఒక సాధారణ గ్రామీణ, మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన శ్యామ్, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని క్రీడాభిమానులు మరియు గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

## బాన్సువాడలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా బాన్సువాడ లోని అంబేద్కర్ భవన్ లో సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆధ్వర్యంలో శనివారం నాడు యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంల ఎర్వల కృష్ణ రెడ్డి,అంజి రెడ్డి,జంగం గంగాధర్ ప్,భగవాన్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఎం పి ఓ ఎంపీడీవో తోపాటు ఇతర అధికారులు,అనధికారులు,పుర ప్రముఖులు,విద్యార్థులు,పాల్గొన్నారు ఈ సందర్భంగా.ఆయుష్ టీచర్ వోట్లం గారి శ్రీనివాస్ గౌడ్ శిక్షణ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలి

### నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా ప్రోత్సహించాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేసుకుని, నిర్ణీత గడువు లోపు లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కార్యోన్ముఖులను చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఏ.ఈలు, పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, మండల ప్రత్యేక అధికారులు, సూపర్వైజరీ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటదివెంట వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితి సహకరించని లబ్ధిదారులు ఉంటే, అవకాశం ఉన్న చోట మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ కింద వారికి లక్ష రూపాయల వరకు రుణం ఇప్పించి, బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. పైలెట్ గ్రామాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, మార్కింగ్ చేసిన ప్రతి ఇల్లు పునాది, గోడలు, రూఫ్ లెవెల్ దశలను దాటుకుని పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరుపుకునేలా లబ్ధిదారులకు తోడ్పాటును అందించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇసుక కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అటవీ సంబంధిత ఇబ్బందులను అధిగమించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా కృషి చేయాలని అధికారులకు హితవు పలికారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు సమర్పించాలని సూచించారు.

### వనమహోత్సవం విజయవంతానికి సన్నద్ధం కావాలి

వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేలా ఆయా శాఖల వారీగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధం అయి ఉండాలని కలెక్టర్ సూచించారు. మొక్కల పంపిణీకి నర్సరీలను సమాయత్తం చేయాలని, లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేలా అనువైన ప్రదేశాలను గుర్తిస్తూ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆయా పథకాలు, కార్యక్రమాలు జిల్లాలో సమర్థవంతంగా అమలయ్యేలా అంకిత భావంతో కృషి చేయాలని, సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా ప్రచారా మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ శాఖ అధికారి నివర్తి, ఈ.డీఎం కార్తీక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను ఛేదించాలి : వాల్మీకి ఫౌండేషన్ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:




పేద విద్యార్థులకు విద్యా, వసతి, వైద్య సహాయంతో పునర్వాసన కల్పిస్తూ సమాజానికి సరికొత్త దిక్సూచి చూపిస్తున్న వాల్మీకి ఫౌండేషన్, శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను ఛేదించాలి అనే థీమ్‌తో వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వాల్మీకి గురుకుల్లో నిరాశ్రయ విద్యార్థుల కోసం సేవలందిస్తున్న ఫౌండేషన్ సేవలను ప్రపంచ స్థాయి సంస్థలు ప్రశంసించాయి. ముఖ్య అతిథులుగా హాజరైన స్కాల్ ఇంటర్నేషనల్ టూరిజం బాడీ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఎన్.ఎస్. ఎన్. మోహన్, ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జి.బి.కే రావు వాల్మీకి సేవలను అభినంది ంచారు. వాల్మీకి ఫౌండర్ ప్రెసిడెంట్ సూర్య గణేష్ వాల్మీకి మాట్లాడుతూ, "చదువు ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమని నమ్మి గత 17 ఏళ్లుగా సేవలు అందిస్తున్నాం. పిల్లలకు నాణ్య మైన భవిష్యత్తు ఇవ్వడమే మా లక్ష్యం అన్నారు. అలాగే పుస్తకాలు, బ్యాగులు, ఆట వస్తువులు, బాలికల కోసం శానిటరీ ప్యాడ్లు పంపిణీ చేశారు. ప్రత్యూష సపోర్ట్ సహకారంతో పర్యావరణ అనుకూలమైన 3,000 శానిటరీ ప్యాడ్లు అందజేయడం విశేషం. ఈ సంవత్సరం నుండి ప్రగతి రిసార్ట్స్ సహకారంతో గ్రామీణ యువతకు మూడు నెలల ఉపాధి శిక్షణతో పాటు, ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సహకారంతో వృత్తి నైపుణ్యాలు కల్పించే ప్రాజెక్టు ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. కో ఫౌండర్ హరి కిషన్ వాల్మీకి మాట్లాడుతూ, "వింగ్స్ ఆఫ్ హోప్" ప్రాజెక్ట్ ద్వారా 500 మంది విద్యార్థులకు విమాన ప్రయాణం, 120 ఆశ్రమాల్లోని వృద్ధులు, విద్యార్థులకు "ఎగ్ బ్యాంక్" ద్వారా పోషకాహారం అందించాం" అన్నారు. మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ, వాల్మీకి ఫౌండేషన్ ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అవసరాలను తీర్చడంలో అగ్రగామిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మరియు సామాజిక సేవకుడు మర్పల్లి అశోక్ నాలుగేళ్లుగా పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తూ విశేష సేవలు అందిస్తున్నట్టు గుర్తించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫౌండేషన్ సభ్యులు పుష్ప వాల్మీకి,అభిమాన్, ప్రియాంక,నాయుడు,చిన్నలతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,వెయ్యికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం కాపాడుకోవడం కోసమే యోగ



- జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఎ ఇంద్రసేనారెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

మన ఆరోగ్యాన్ని మన యొక్క శ్రేయస్సుని కాపాడుకోవడంలో యోగ కీలక భూమిక పోషిస్తుందని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ ఇంద్రసేనారెడ్డి అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం, యాంటీ డ్రగ్స్ అవర్ నేన్స్ వీక్ పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ఆదేశానుసారం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జూలూరుపాడు సర్కిల్ పరిధిలోని చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొని యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ.. మన జీవన శైలిలో కుటుంబ పోషణ కోసం, అహర్నిశలు శ్రమిస్తూ మన శరీరాన్ని మన ఆరోగ్యాన్ని కాపాడుకోలేక పోతున్నామన్నారు. దీని ద్వారా ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులకు గురి అయ్యి, ప్రాణాలు కోల్పోతున్నామని. వీటన్నింటినుంచి మనల్ని మనం కాపాడుకోవడం కోసం ప్రతి రోజు యోగ (వ్యాయామం) తప్పనిసరిగా చేయాలన్నారు. ఇలా చేయడం వల్ల మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ శివరామకృష్ణ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత, జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు ఎండి వాజీద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి సృజన, ఉపాధ్యాయులు సిహెచ్ మధు, సురేష్ బాబు, సిఆర్పి సేవియా, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా యోగా దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



యోగ డే సందర్భంగా ,శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బోనకల్లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ అనుముల. మోహన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యోగ ట్రైనర్ ఆత్మకూరి నాగేశ్వరావు యోగా వల్ల కలిగే ప్రయోజనాలు విద్యార్థులకు ఏ విధంగా జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చు, యువకులు తమ శక్తిసామర్థ్యాలను ఎలా పెంచుకోవాలో, యువతి యువకులు,అంతా యోగ, మెడిటేషన్ చేయాలని తెలియజేశారు. తదనంతరం యోగాసనాలు విద్యార్థులతో వేయించడం జరిగింది. జూనియర్ కళాశాల సిబ్బంది నిత్య జీవితంలో యోగా యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించినారు. అనంతరం అధ్యాపకులు ట్రైనర్ నాగేశ్వర్ రావు ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ఉన్నం. రామకృష్ణ అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం , పద్మావతి, రమేష్ ,రాజేంద్ర , తిరుపతిరావు, ప్రేమ్ కుమార్ రెడ్డి , యు డి సి మదర్, జస్వంత్ , బుజ్జమ్మ , అరుణ కుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
22-06-2025


# యూరియా కొరత లేదు..రైతులు ఆందోళన పడవద్దు.

## జిల్లా వ్యవసాయ అధికారి: తిరుమల ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్



రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు సదాశివ నగర్ మండలంలోని ప్రాథమిక సహకార సంఘాలలో అందు బాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. శనివారం పద్మాజీవాడి సొసైటీ కార్యాలయన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. యాసంగి సీజన్ లో సాగు విస్తీర్ణం, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 19900 యూరియా బస్తాలు రైతులకు సొసైటీలలో సరఫరా చేయడం జరిగిందని అన్నారు. మార్కెఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు,జిల్లా కోపెరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్,రైతు ఉత్పత్తిదారుల సంస్థలుద్వారా రైతులకు అందుబాటులో ఉండేలా చేపట్టమన్నారు. రైతుల అవసరాలను సకాలంలో తీర్చేందుకు జిల్లాకు పది మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా,సకాలంలో సరఫరా కొనసాగిం చేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవ సాయ శాఖా డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. యూరియా సరఫరా అనేది నెల సప్లై ప్లాన్ ప్రకారం ప్రతి రోజు సరఫరా ఉంటుందని,రైతులు ఎటువంటి ఆందో ళన అవసరం లేదాన్నారు. జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవ సాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షి స్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా మండల వ్యవసాయ అధి కారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, సొసైటీ చైర్మన్ గంగాధర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలక్ష్మి, గాయత్రి, సొసైటీ సీఈఓ గంగాధర్,రైతులు పాల్గొన్నారు.

# జెడ్‌పిహెచ్ఎస్ పెట్ సంగంలో ఘనంగా యోగ దినోత్సవం...

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం లో శనివారం ప్రపంచ యోగ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. ఉ దయం ఆరుగంటల నుండి 7 వరకు ఆసనాలు,సూర్యనమస్కారం, ప్రణయాలు చేపట్టారు. భారతదేశంలో పుట్టిన యోగ ఈ రోజు ప్రపచవ్యాప్తంగా ఆసరగా నిలిచిందని మానసిక ఒత్తిడి, వివిధ రకాల రోగాలను నయం చేసుకోవచ్చున్నారు. యోగ కేవలము వ్యాయామమే కాదని అది మనిషి జీవన విధానం అన్నారు, కార్యక్రమాల్లో ప్రధాన ఉప్పధ్యాయుడు కుమారస్వామి గంగకుమార్, బండి రాజులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు.. రైతులెవరు ఆందోళన చెందవద్దు



## మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని సొసైటీలలో ఎటువంటి యూరియా కొరత లేదని రైతులెవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి తెలిపారు. రైతులు తొందరపడి దొరకదేమోనన్న భయంతో మొత్తం సీజన్ కి సరిపడా యూరియాని ఒకే విడతలో తీసుకెళ్లొద్దని . మన పంట దశను బట్టి యూరియాను దప దఫాలుగా వేసుకోవడం ఉత్తమం కావున రైతులు యూరియా కొరత అవుతుందేమో అని భయాన్ని వదిలేసి రైతులకు పంట దశను మరియు అవసరాన్ని బట్టి ఎరువులను జాగ్రత్తగా తీసుకెళ్లి వినియోగించు కోవాలని రైతులకు సూచించారు.అలాగే మండలంలో ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 895.5 మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వబడింది. వచ్చిన యూరియా మొత్తం రైతుల అవసరాలకు అనుగుణంగా రైతులకు వితరణ చేయబడింది. ఇంకా రైతుల అవసరం బట్టి జిల్లాకు ఇంకా పదివేల మెట్రిక్ టన్నులు వచ్చి ఉన్నది కాబట్టి రైతులందరూ ఎటువంటి ఆందోళన చెందకుండా ఎరువులను తీసుకెళ్లాలని తెలిపారు .

# బస్తీ దావఖాన పోర్టింగ్ స్టాఫ్ ను కాంట్రాక్టు విధానంలో కొనసాగించండి

ఏ

## .ఎం ఎల్. సి. కోదండరాం కు సపోర్టింగ్ స్టాఫ్ వినతి.....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ఏజెన్సీ ల ద్వారా వేతనాలు చెల్లించడం ద్వారా సపోర్టింగ్ స్టాఫ్ ల వేతనాలు సకాలంలో రావడం లేదని, ప్రస్తుతం నాలుగు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని మరియు పీఎఫ్, ఈఎస్ఐ కూడా సరిగ్గా జమ చేయడం లేదని ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వం నేరుగా వేతనాలు ఇప్పించాలని రంగారెడ్డి జిల్లా ఎల్ బి నగర్ లోని భాగ్యనగర్ ఫంక్షన్ హాల్ లో కలిసి ఎం. ఎల్. సి కోదండరాం కు వినతి పత్రం ఇచ్చినట్లు బస్తీ దవాఖాన కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు మంగలపాటి సుమన్ , ప్రధాన కార్యదర్శి ఖాన్ ఆంజాద్ అలీఖాన్ ,కన్వీనర్ మెతుకు ఉప్పలయ్య తెలిపారు. బస్తీ దావఖానాలలో కాంట్రాక్టు విధానం లో నియామకమైన హైదరాబాద్, మేడ్చల్ -మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన బస్తీ దావఖన సపోర్టింగ్ స్టాఫ్ లను ఇటీవల ఏజెన్సీ లకు అప్పగించడం జరిగింది సపోర్టింగ్ స్టాఫ్ అందరిని కాంట్రాక్టు విధానం లేదా కార్పొరేషన్ విధానంలో కొనసాగించుటకు ప్రభుత్వాన్ని ఆకుల శ్రీనివాస్ టి. జె.ఎస్ కన్వీనర్ కోరారు. ఈ కార్య క్రమంలో బస్తిదవాఖాన సపోర్టింగ్ స్టాఫ్ సిబ్బంది శ్రీలత, భానుప్రియ, పారిజాత, హరిక, మంజుల, యాదమ్మ, అనిత, సుశీల, కవిత, రవిగౌడ్, శారద, భారతి, నవీన్, బాలరెడ్డి, రత్నమాల, రౌతు నరసింహ్మ, తదితరులు, పాల్గొన్నారు.



# తెలంగాణ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విషాదం

## కెమిస్ట్రీ లెక్చరర్ అనుమానాస్పద స్థితిలో మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్కి తెలంగాణ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విషాదం. శనివారం చోటుచేసుకుంది. ఇదే పాఠశాలలో కెమిస్ట్రీ లెక్చరర్ గా పని చేస్తున్న సప్న అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మోర్తాడ్ మండలం గాండ్లపేటకు చెందిన కెమిస్ట్రీ లెక్చరర్ గా పనిచేస్తూ, గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉంటుంది. శుక్రవారం రాత్రి విద్యార్థులతో కలిసి పడుకుంది. ఉదయం లేవకపోవడంతో విద్యార్థులు లెక్చరర్ సప్న ను నిద్ర నుంచి లేపడానికి ప్రయత్నించగా, అప్పటికే మృతి చెందినట్లు విద్యార్థులు గుర్తించారు. లెక్చరర్ సప్న ఏ విధంగా చనిపోయిందో ఆరా తీస్తున్నారు. పోలీసులు మాత్రం దీనిని గుండెపోటుగా వెల్లడి స్తుండగా, అనుమా నాస్పద స్థితిలో మృతి చెందినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతు రాలి కుటుంబ సభ్యులు వస్తే అసలు విషయాలు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఘటన తెలిసిన వెంటనే బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సంఘటన స్థలం చేరుకొని లెక్చరర్ సప్న మృతి పట్ల ఆరా తీశారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బిజెపి నాయకులు, కార్యకర్తలు యోగాసనంలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కాని.. తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహోజ్ఞాని, తెలంగాణసిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య స్వర్గీయ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా శనివారం వారి సేవలను స్మరించుకుంటూ బాన్సువాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని జయ శంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్ , మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు డాక్టర్ దుద్దాల అంజి రెడ్డి, బాన్సువాడ సహకార సంఘం అధ్యక్షులు ఏర్వాల కృష్ణ రెడ్డి , మాజీ ఎంపిపి ఎజాజ్ , బుడిమి సహకార సంఘం మాజీ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, వడ్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హకీమ్, ఇళ్యాస్, ఉదయ్, తదితరులు, పాల్గొన్నారు.

# కెటిఎస్‌లో ఘనంగా యోగ దినోత్సవం..



## ప్రిన్సిపాల్ పరుశురాం

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలో ఉన్న కేటీఎస్ పాఠశాల లో శనివారం రోజు ప్రపంచ యోగ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పరశు రాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..ఉదయం ఆరుగంటల నుండి 7 వరకు ఆసనాలు, సూర్య నమస్కారం, ప్రణయాలు చేపట్టారు. భారతదేశంలో పుట్టిన యోగ ఈ రోజు ప్రపచవ్యాప్తంగా ఆసరగా నిలిచిందని మానసిక ఒత్తిడి, వివిధ రకాల రోగాలను నయం చేసుకోవచ్చు అన్నారు, యోగ కేవలము వ్యాయామమే కాదని అది మనిషి జీవన విధానం అన్నారు, కార్యక్రమాల్లో పాఠశాల డైరెక్టర్ సూరత్ రామ్, హరిసింగ్, విజయ్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ ల తో ప్రత్యేక సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శనివారం నాడు బాన్సువాడ నియోజక వర్గ తహసీల్దార్ లతో సమావేశం నిర్వ హించారు .జూలై నెలలో జరిగే బూత్ లెవెల్ అధికారుల శిక్షణ కొరకు చేయవలసిన ఏర్పాట్ల గురించి, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బాన్సువాడ, బీర్కూర్, నస్రు ల్లాబాద్, వర్ని, చందూర్, మోస్ర, రుద్రూర్, కోటగిరి, పోతంగల్ తహసీల్దార్ (సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు) లతో సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# కార్మిక శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన

## బాన్సువాడ డివిజన్ మాల మహానాడు సంఘం ప్రతినిధులు...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, మైనింగ్ శాఖల మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ని శనివారం నాడు హైదరాబాద్ సోమాజిగూడ లోని వారి నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపిన అంబేద్కర్ సంఘం బాన్సువాడ డివిజన్ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ నర్సింలు, డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్, మాజీ సర్పంచ్ కొత్తాబాద్ సాయిలు, డివిజన్ నాయకులు మన్నె నాగ భూషణం, హన్మాజీపేట్ సాయిలు, పట్టణ మాజీ అధ్యక్షులు దొనకంటి వినోద్ కుమార్, పోచారం ఉపాధ్యక్షులు పరిమళ సాయిలు, సోమేశ్వర్ యువ నాయకులు బయ్యని కృష్ణ. తదితరులు, పాల్గొన్నారు.

# తండాలలో పచ్చని పండుగ... మొక్కలు నాటి స్ఫూర్తిని చాటిన యువత, పెద్దలు!



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

లింగంపేట్ మండలంలోని కొండాపూర్ తండా,ముంబాజీపేట్ తండాలు శనివారం పచ్చదనంతో కళకళలాడాయి. బానోత్ సురేష్ నాయక్ నేతృత్వంలో ఐదేళ్లుగా కొనసాగుతున్న మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా,మాజీ ఎంపీ బీబీ పాటిల్ మరియు దూరదర్శన్ రిటైర్డ్ అధికారి తారాచంద్ నాయక్ అందించిన 71 కొబ్బరి, మామిడి మొక్కలను గ్రామస్థులు ఉ త్సాహంగా నాటారు. నాటిన ప్రతి మొక్కనూ కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద నాయకుడు అన్నస్ రావు, గన్యా,వేణు సింగ్,ప్రేమ్ సింగ్, పరశురామ్, దుర్గాదాస్, సమ్లా, గణేష్,రాహుల్ దరిసింగ్,వెంకట్ రామ్ తదితరులు పాల్గొన్నారు

# ఏఐబిఎస్ఎస్ వర్ని మండల అధ్యక్షుడుగా మాలోత్ గంగారం నాయక్..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి నాయక్ శని వారం నాడు వర్ని మండల్ అధ్య క్షుడిగా మాలోత్ గంగారం నాయక్ని ఎన్ను కోవడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన బంజారా సోదరు లందరికీ ఎల్లవేళల రుణపడి ఉంటానని, ఈ అవకాశమిచ్చిన పెద్దలందరికీ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్న, అలాగే ఈ కార్యక్రమానికి ప్రతి తండా నాయక్ కారో భారీ పాల్గొనడం జరిగింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
22-06-2025


# తనువు మనస్సు ఆత్మను ఏకం చేసేది యోగ

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తనువు, మనస్సు, ఆత్మను ఏకం చేసేది కేవలం యోగ తోనే సాధ్యమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్త అన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ నిజామాబాదు, పతంజలి వారు వేరువేరుగా శ్రీరామ గార్డెన్, మున్నూరుకాపు కల్యాణ మండపంలో నిర్వహించిన అంత ర్జాతీయ యోగ దినోత్సవం - 2025 కార్యక్రమానికి ఎమ్మెల్యే ధనపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రతి కుటుంబం రోజువారీ దినచర్యలో యోగాను జోడించుకోవాలని పిలుపునిచ్చారు. తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే సాధనమే యోగ అన్నారు. యోగ మన ప్రాచీన సాంప్రదాయం నుంచి వచ్చిన ఒక అమూల్య మైన బహుమతిని నేటి తరానికి అందించాలని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 11సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమంతా యోగ ఫర్ వన్ - ఎర్త్ వన్ హెల్త్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఒక లక్ష ప్రాంతాలలో భారీ యోగ ప్రదర్శనాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ఆరోగ్య భద్రతా విషయంలో ప్రాచీనమైన యోగను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఘనత మన దేశానికి దక్కుతుందన్నారు. 2014 మన భారత ప్రధానమంత్రి మోడీ కృషి ఫలితంగా ఐక్యరాజ్యసమితి జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందన్నారు. 2015 న్యూఢిల్లీలో మొట్టమొదటిసారిగా జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకొని రెండు గిన్నిస్ ప్రపంచ రికార్డులు సాధించిన విషయాన్నీ గుర్తు చేసారు. యోగా మూలకర్త, సృష్టికర్తగా ఆ పరమశివున్ని చెప్పవొచ్చని మునులు, ఋషులు కాలం నుంచి దాదాపు 5 వేల సంవత్సరాలుగా యోగ మన దేశంలో ఆచరిస్తూస్తున్నాం అన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నపిల్లల దగ్గర నుంచి పండు ముసలి వరకు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపడానికి యోగ ఒక సాధనంగా ఉపయోగపడుతుం దన్నారు. యోగా సాధనతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని పొందవచ్చని, ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలను తగ్గించడంలో యోగ అద్భుతంగా సహాయపడుతుందన్నారు.సీనియర్ సిటిజన్లు, మధుమేహరోగులు, గర్భిణీ స్త్రీలు, మారకద్రవ్యలకు బానిసలైన వారు బయటపడటానికి చికిత్స తీసుకుంటున్న వ్యక్తులకు యోగ ఒక వరంలా పనిచేస్తుందన్నారు. ఇందూర్ జిల్లాను కూడా యోగ ప్రదర్శనలో మొదటి స్థానంలో రికార్డ్ సాధించే విదంగా అందరం కృషి చేయాలనీ సూచించారు. అనంతరం పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా పలువులు ప్రముఖులతో కలిసి యోగ ఆసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో యోగ ప్రముఖులు రామచందర్, ప్రభాకర్, సంగీత, ఆయుష్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టర్ తిరుపతి, గంగ దాస్, వందన తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

హైదరాబాద్ లో తెలంగాణ పరిశ్రమల సంస్థ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ని శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ అగ్రో కాసుల బాల్ రాజ్ , జనరల్ మేనేజర్ యూనస్ కలవడం జరిగింది. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, తదితరులు, ఉన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త రహీం సైఫీ కుమార్తె వివాహం నిన్న రాత్రి శంషాబాద్ లోని క్లాసిక్ త్రి కన్వెన్షన్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హాజరయ్యారు. వారితో పాటు ప్రముఖ న్యాయ వాది, డోంగ్లి మండల అధ్యక్షులు రాజు పటేల్ ఉన్నారు.

# నీలా క్యాంపులో ఆక్రమణకు గురైన స్మశానవాటిక భూమి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని నీలా క్యాంపు గ్రామంలోని సర్వే నంబర్ 586లో ఉన్న 9 గుంటల హిందూ స్మశానవాటిక భూమిని కొందరు ఆక్రమించి దున్నడం జరిగింది.ఈ ఆక్రమణను గుర్తించిన స్థానికులు శనివారం రెంజల్ ఎమ్మార్వో శ్రావణ్ దృష్టికి తీసుకెళ్లారు.సమచారం అందుకున్న ఎమ్మార్వో శ్రావణ్ వెంటనే స్పందించారు.బీజేపీ మండల అధ్యక్షుడు,మాజీ వైస్ ఎంపీపీ క్యాతం యోగేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్,అలాగే గ్రామ ప్రజలు రమేష్, దాసు, రవి తదితరులతో కలిసి స్మశానవాటిక భూమిని పరిశీలించారు. ఆక్రమణకు గురైన భూమిని స్వయంగా పరిశీలించిన ఎమ్మార్వో, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈవిషయంలో తమ పూర్తి సహకారం ఉంటుందని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎమ్మార్వో సకాలంలో స్పందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# యోగ అనేది ఒక థెరపీ లాంటిది

**గిరిరాజ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ ఎస్. రంగరత్నం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




మానవ జీవన విధానంలో యోగాసనాలు అనేవి ఒక సైకోథెరపీ అదే విధంగా ఫిజియోథెరపీ లాంటిదని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్. రంగరత్నం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిరిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ యోగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ రంగరత్నం మాట్లాడుతూ ఆరోగ్యాన్ని రక్షించుకునేందుకు యోగాసనాలు ఎంతో దోహదపడుతాయని ప్రస్తుత సైన్స్ విధానాన్ని జోడించి వివరించారు. అదేవిధంగా ప్రముఖ యోగ శిక్షకుడు తిరుమల్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు చేయించి యోగ విశిష్టతను వివరించారు. అనంతరం ఆయనను జి జి కాలేజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు వెంకటరమణ, సుధాకర్, రజిత, నరేష్, దస్తప్ప, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్) యందు అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంతో యోగాసనాలు వేశారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సి.శోభారాణి యోగా యొక్క ప్రాముఖ్యత, ఈ 2025 వ సంవత్సరం యోగా ప్రధానాంశం అయిన "యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్"ను గురించి వివరించారు.వైస్ ప్రిన్సిపల్ మీనా అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



తెలంగాణ ఆకాంక్షను తెలంగాణ నలుమూలలకు చేర్చిన ప్రచండ శక్తి తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలహెూప్రధానోపాధ్యాయుడు డాక్టర్ సల్ల సత్యనారాయణ అన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమీకరించు, బోధించు, పోరాడు అనే అంబేద్కర్ మార్గంలో జయశంకర్ సార్ తెలంగాణ భావజాల వ్యాప్తిహెూచేయగలిగాడని ఆయన వేసిన బలమైన పునాదులే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి నాంది పలికాయని ఆయన అన్నారు. అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రస్తావిస్తూ ప్రపంచానికి భారతదేశం అదించిన వరం యోగా అని ఆయన అన్నారు. జూన్ 21న జయశంకర్ సార్ వర్ధంతి తో పాటు, అంతర్జాతీయ యోగా దినోత్సవం, అంతర్జాతీయ సంగీత దినోత్సవం నిర్వహించుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. గోపాల్, రాధాకృష్ణ,హెూజావిద్, డాక్టర్ గంగాధర్, ఘనపురం దేవేందర్,హెూకృష్ణంరాజు, స్వరూప, శ్రీలత, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులు వివిధ యోగాసనాలతో ఆకట్టుకున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు.శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి గ్రామ,మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు మరియు పారిశుధ్యంపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ వీసీలో ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుండి బోధన్ డీఎల్పీఓ నాగరాజు,ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఏఈలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎల్పీఓ నాగరాజు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి,పనులను వేగవంతం చేయాలని సూచించినట్లు తెలిపారు.ఇంకా నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చూడాలని,అలాగే నిర్మాణాలు కొన సాగుతున్న వాటిని వెంటనే ఆన్లైన్ చేసి బిల్లులు చెల్లించేలా చూడాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ పారిశుధ్యంపై దృష్టి సారించాలని కూడా కలెక్టర్ ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.



# ప్రపంచాన్ని యోగా ఏకం చేసింది

(మొదటి పేజీ తరువాయి)..



ఈ భారతీయ ఆరోగ్య సంవిధానానికి ఆమోద ముద్రవేశాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందికి ఇది నిత్యనూతన జీవిత ప్రదాయిని అయిందని ఇది భారత్కు గర్వకారణం అన్నారు. సిడ్నీ ఒపేరా హౌస్ నుంచి ఎవరెస్టు శిఖరం దాకా ఖం డాంతరాల వరకూ నేడు యోగా ఓ ఆచరణీయ ప్రక్రియ అయింది. యోగా సార్వత్రికం , సగర్వ పతాక శీర్షికం అన్నారు. మనసు శనీనం మస్కిష్కాల లయాత్మక సమన్వయం కల్గించే అపార ఆనందం యోగాతోనే సొంతం అవుతుంది. భారత్కు ఇది శాశ్వతం అవుతుందన్నారు.

# ఇందూర్ పాఠశాలలో యోగ దినోత్సవ వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ఇందూర్ హైస్కూల్ లో అంతర్జాతీయం యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆచన్ పల్లి లో గల ఇందూర్ పాఠశాల ప్రాంగణంలో శనివారం యోగ నిర్వహించారు. యోగ గురువులు గంగాధర్, అనిల్ గార్ల సారథ్యంలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిశోర్ మాట్లాడుతూ..శారీరక రుగ్మతలతో పాటు మానసిక మాంద్యాన్ని సైతం నివారించగల అద్భుతమైన శాస్త్ర విద్యయే యోగ అని పేర్కొన్నారు. నేడు 180 దేశాలకు పైగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపు కుంటున్నాయని అన్నారు. ప్రపంచ స్థాయిలో మన యోగశాస్త్రానికి లభించిన ప్రాచుర్యానికి ఇది తార్కాణంఅని వివరించారు. ప్రతి విద్యార్థి యోగను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకొని ఆరోగ్య కరమైన జీవితాన్ని సాగించాలని ఉద్బోధించారు.సూర్య నమస్కారం, చక్రాపనం, భుజంగాసనం, హలాసనం ,శవాసనం తదితర అనేక ఆసనాలను విద్యార్థులు అభ్యసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సాయిలు, సంతోష్ ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# జాన్కంపేట్ పతంజలి యోగా కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జాన్కంపేట్ పంతంజలి యోగా కేంద్రం ఆధ్వర్యంలో యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యోగా యొక్క ప్రయోజనాలు,అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈమేరకు యోగాశిక్షకులు బాలకిషన్ మాట్లాడుతూ...యోగా ధ్యాన సాధనలో బాహ్యంగా, అంతర్గత శక్తులను వెలికితీయటానికి ఉపయోగపడు తుందన్నారు.యోగాసానాలు అద్భుతమైన శక్తులను వెలికితీసేందుకు దోహదం చేస్తాయన్నారు.పతంజలి మహర్షి యోగాను ఎనిమిది భాగాలుగా విభజించారని వీటిలో మొదటిది ధ్యాన సాధనలో బాహ్యంగా సహాయపడితే, చివరి మూడు అంతర్గత శక్తులను వెలికితీయటానికి ఉపయోగపడతాయన్నారు. అహింస సత్యం, బ్రహ్మచర్యం, దొంగతనానికి పాల్పడకపోవడం, కోరికలను అదుపులో ఉంచుకోవడం వంటి ఐదు అంశాలను పాటించినప్పుడే యోగ సాధకుడు ముందుకు అడుగు వేయాలన్నారు. యోగా సాధన దేహంతోనే చేయవలసి ఉంటుంది కాబట్టి శరీరం రోగగ్రస్తం కాకుండా ఆరోగ్యంగా దృఢంగా ఉండాలన్నారు. ప్రకృతిలో ఎలాంటి మార్పులు వచ్చినా తట్టుకునే శక్తి కలిగి ఉండి వాంఛలు అదుపులో ఉండాలన్నారు.ప్రతి వ్యక్తి మానసికంగా,శారీరకంగా మంచి ఫలితాలను పొందాలంటే పరిశుభ్రత,సంతృప్తి, సంయమనం,ధర్మశాస్త్రాల అధ్యయనం, ప్రతి చర్యను భగవత్ అర్పితం చేయడం వంటి ఐదు నియమాలను పాటించాలని సూచించారు.యోగా సాధనతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించుకోవచ్చని, ప్రాణాయామం ద్వారా ఆరోగ్య జీవన ప్రయాణానికి సోపానమని, ధ్యానం మానసిక దారుఢ్యానికి ప్రాణమని, ఆరోగ్య సమాజం యోగా ద్వారానే సాధ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడుల నుండి తప్పించుకోవాలంటే ధ్యానం ఒక్కటే మార్గమని, యోగా చేయాలి రోగాలను తరమాలని పేర్కొన్నారు. సూర్యనమస్కారాలతో శరీరంలోని 638కండరాలకు శక్తి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యోగా సాధకులు చిక్కెల సుదర్శన్, చిలుకనారాయణ,పిట్ల సాయిలు,సుదర్శన్,ఆంజనేయులు,లింగం, గంగాధర్,ఉప్పుసురేష్, సుమన్, కందగట్ల రాంచందర్ తదితరులు ఉన్నారు.



TIMES OF VARTHA (22-06-2025)1234567_times of varha main (13-2).qxd 6/22/2025 6:30 AM Page 5



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com




# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శనివారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం, కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో 3. కోట్ల ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందన్నారు. గతం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500, 1వెయ్య కలిపి 4500 ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, అనంతరం విడతల వారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం రైతు రుణమాఫీ రైతు బీమా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు, మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు చేయడం జరిగిందని,ఆరు గ్యారెంటీ ల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు, బయ్యారం మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారురాలు బరిగెల ఉపేంద్ర భర్త ఉపేందర్ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి వారికి నూతన వస్త్ర లను అందజేశారు, వేగంగా ప్రభుత్వ సూచించిన ప్రకారం ఇంటి నిర్మాణాన్ని చేపట్టి ఆన్లైన్ ద్వారా డబ్బులు జమ చేయడం జరుగుతుందని వారికి సూచించారు, ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే కొత్తపేట లో . మూడు కోట్ల, 25 లక్షల వ్యయంతో వసతి గృహం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రిగారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె వీరబ్రహ్మాచారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ రాజయ్య, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**పాల్గొన్న ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్**

**అతిథి గా విచ్చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సాంబశివరావు**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్, ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ సాంబ శివ రావు యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ నేతృత్వంలో యోగ ఆసనాలను ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ముందు ప్రదర్శింప చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ యోగ ఆసనాలు ద్వారా మనసు ప్రశాంతత, మానసిక ఉల్లాసాన్ని మరియు ఒత్తిడిని తగ్గించి ఆసనాల ద్వారా నియంత్రణ ఉంటుందని అన్నారు. నేడు అంతర్జాతీయ పదకొండు వ యోగా దినోత్సవం జరుపుకోవడం శుభ పరిణామం అని అన్నారు. ప్రతి విద్యార్థి, ప్రతి వ్యక్తి కూడా ఉదయాన్నే యోగ వాసనాలను ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రీతా చౌహాన్, రితీష్ కుమార్,సతిష్ చౌదరి,శుక్లా, భాస్కర్, క్రాంతి కుమార్, మోహసిన్ బేగ్, పాషా,అమన్, శ్రీలత, ఫీరోజ్ బాబా, యాసిన్ , అఫ్రీన్ అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యోగ ద్వారా ఒత్తిడిని జయించడం సాధ్యం

**కాకతీయ ఒలంపియాడ్ డైరెక్టర్ రామోజీరావు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



నిరంతరం యోగాసనాలు సాధన చేయడం ద్వారా ప్రతి విధమైన ఒత్తిడిని జయించడం సాధ్యమవుతుందని కాకతీయ ఒలంపియాడ్ పాఠశాల డైరెక్టర్ చెరుకూరి రామోజీరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ రామోజీరావు మాట్లాడుతూ మానసిక, శారీరక ఒత్తిడి తోపాటు కఠినమైన పరిస్థితులను అధిగమించేందుకు యోగ ఎంతో దోహదపడుతుందన్నారు. అందుకే ప్రస్తుత సాంకేతిక యుగంలో మన దినచర్యలో యోగాను ఒక భాగంగా అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు అద్భుతమైన యోగాసనాలు ప్రదర్శించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో కే ఓ ఎస్ విద్యార్థి స్మైత్రికా చారి ఉత్తమ ప్రతిభ ప్రదర్శించడం పట్ల ఆమెను అదేవిధంగా యోగ శిక్షకుడు గంగాధర్ ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వస్త్రాల చంద్రశేఖర్, కేఓఎస్ ఐ – 20 అకాడమిక్ ఇంచార్జ్ సుచరిత, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

**వైద్యారోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యారోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ శనివారం సమీక్ష జరిపారు. క్షయ, హెచ్ఐవీ నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు క్షయ వంటి వ్యాధులను నివారించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామగ్రామాన ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్షయ, హెచ్ఐవీ వ్యాధుల నిర్ధారణ కోసం విరివిగా శాంపిల్స్ సేకరించాలని సూచించారు. టీ.బీ సోకినట్లు నిర్ధారణ అయిన వారు క్రమం తప్పకుండా మందులు వాడేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం టీ.బీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీ.బీ నియంత్రణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి, నిజామాబాద్ ను టీ.బీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ హితవు పలికారు. వైద్య పరీక్షలలో పాజిటివ్ వచ్చిన వారికి చికిత్సలు అందించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితంగా మెలిగిన వారికి కూడా పరీక్షలు జరపాలని, తద్వారా ఒకరి నుండి మరొకరికి ఈ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టేందేందుకు వీలవుతుందని అన్నారు. ప్రతి రోజు కనీసం రెండు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు, శాంపిల్స్ సేకరణ జరపాలని ఆదేశించారు. ముఖ్యంగా క్షయ వ్యాధి సోకేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. శాంపిల్స్ సేకరణలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువు లోపు లక్ష్యానికి మించి శాంపిల్స్ సేకరించేలా ఒక్కో ఆరోగ్య కేంద్రం వారీగా లక్ష్యాలు విధిస్తూ, వాటిని పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. క్షయ వ్యాధి, హెచ్ఐవీ నియంత్రణ కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, సాధించిన ప్రగతిని వివరిస్తూ సమగ్ర నివేదికలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం, జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దేవి నాగేశ్వరీ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 287.78 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద శనివారం వరకు జిల్లాలోని 2,63,413 మంది రైతుల ఖాతాలలో రూ. 287.78 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం – 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,98,472 మంది రైతులకు రూ. 326.03 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు, 18, 19వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 26,075 మంది రైతుల ఖాతాలలో రూ. 53.84 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. శుక్రవారం 16958 మంది రైతుల ఖాతాలలో రూ. 45.25 కోట్ల నిధులు జమ అయ్యాయని తెలిపారు. తాజాగా శనివారం 8208 మంది రైతుల ఖాతాలలో రూ.27.97 కోట్ల నిధులు జమ అయ్యాయని అన్నారు. గడిచిన ఆరు రోజులలో వరుసగా జిల్లాలోని 2,63,413 మంది రైతుల ఖాతాలలో రూ. 287.78 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు.

# కలెక్టర్ ను కలిసిన నుడా చైర్మన్ కేశ వేణు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ఇటీవల నిజామాబాద్ జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టీ. వినయ్ కృష్ణ రెడ్డిని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పార్థ సారథి ఉన్నారు.

# వెల్ నెస్ సెంటర్‌లో మందుల కొరతపై కలెక్టర్ కు ఫిర్యాదు

**కలెక్టర్ ను కలిసిన టీయుడబ్ల్యూజె బృందం**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని టీయుడబ్ల్యూజె – ఐజెయు బృందం శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. కలెక్టర్ ను శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ వెల్ నెస్ సెంటర్‌లో మందుల కొరతపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ వెంటనే సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇస్తామని, మందుల కొరత లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్, బి. నర్సయ్య, అహ్మద్ అలీఖాన్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు గంగాదాస్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి భైర శేఖర్, జిల్లా కోశాధికారి సిరిగాధ ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి ధనుంజయ్, చతుర్వేదం, మహేష్ రెడ్డి, గాదరి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# ఆధునిక యుగంలో ఒక ఒక దివ్య ఔషధం

**మాక్లూర్ మండల బిజెపి అధ్యక్షులు మమత**

టైమ్స్ ఆఫ్ వార్త –మాక్లూర్

ంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా మాక్లూర్ మండల పలు గ్రామాలలో, పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.మాక్లూర్ కేంద్రంలో గల రామాలయంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షురాలు మాదారి మమతా పాల్గొని మాట్లాడుతూ ఈశరీరాన్ని ఆధునిక యుగంలో యోగ ఒక దివ్య ఔషదమని యోగచేయడం వలన శరీరాన్ని ఆరోగ్యాంగా మనసును ప్రశాంత పొందూతామని అన్నారు.తనువును మనస్సుఏకం అవుతాయని అన్నారు. పిల్లల తలితండ్రులు తమ పిల్లలకు చిన్ననాటినుండి అలవాటు చేయాలని, పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు



# నిజామాబాదు రైల్వే స్టేషన్ పరిధిలో యోగ శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే పరిధి లోని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ లోని ప్లాట్ఫారం 2 లో ఆచార్య వేద మిత్ర ప్రముఖ యోగ శిక్ష కుల పరివేక్షణ లో రైల్వే హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ఉదయం 6.30 నిమిషాలకు ఔత్సహికులు, వివిధ విభాగములకు చెందిన రైల్వే సిబంది శ్వేత వస్త్రములను ధరించి యోగ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 60 నిమిషముల నిడివి గల ఈ కార్యక్రమంలో ఆచార్య యోగ మిత్ర వివిధ రకాల యోగ సాధన విధానాములను ప్రయోగత్మకంగా సాధకులకు నేర్పించినారు. ఈ సందర్భంగా సంఘ మిత్ర మాట్లాడుతూ నిత్యం యోగ సాధన ద్వారా మానసిక ఆనందము, శారీరక ఆరోగ్య కలుగుతుందని, యోగ సాధన ద్వారా ఆధ్యాత్మిక కలుగుతుందని యోగ విశిష్టతను వివరించారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

ఆదివారం,
22-06-2025



## 'ఎరుపెక్కిన ఇందూర్'

### దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్న మోడీ ప్రభుత్వం

### టి యు సి ఐ జాతీయ అధ్యక్షుడు అమ్రిష్ పటేల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుందని టి యు సి ఐ జాతీయ అధ్యక్షుడు అమ్రిష్ పటేల్ ఆరోపించారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర మహాసభల సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు వేలాదిమంది కార్మికులతో భారీర్యాలీ నిర్వహించి పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో బహిరంగ సభ జరిపారు. ఈ బహిరంగ సభలు ముఖ్య అతిథిగా హాజరైన టియుసిఐ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ అమ్రిష్ పటేల్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు. అదానీ, అంబానీ, టాటాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతున్నారన్నారు. విమానాలు, విమానాశ్రయాలు, నౌకలు, నౌకాశ్రయాలు, రైళు రైల్వేస్టేషన్లు అన్ని ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయన్నారు. అందుకే తరచూ రైళ్ల ప్రమాదాలు, విమాన ప్రమాదాలు, ఓడల్లో మాదకద్రవ్యాల రవాణా ఘటనలు జరుగుతున్నాయన్నారు. ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టి, ఓట్లు సీట్లు దండుకుంటున్నదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ, ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహులని ముద్రవేస్తూ ప్రజాస్వామ్యవాదులను నిర్బంధిస్తున్నదన్నారు. గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ విధానాలు గత ప్రభుత్వాల కంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికోద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఇతర కార్మిక సంఘాలతో ఐక్య కార్యాచరణగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వనమాల కృష్ణ, కే. సూర్యం మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటిత, అసంఘటిత కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభలో టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. నరేందర్, ఎస్. ఎల్. పద్మ, ఎం. హన్మేష్, సహాయ కార్యదర్శి కే. రాజన్న, జీ. రామయ్య, సి. వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, రాష్ట్ర నాయకులు వెంకన్న, రాజేశ్వర్, ముత్తన్న, మల్లేష్, యాకూబ్ షావలి, వెంకట్ రెడ్డి, అశోక్, సాంబశివుడు, కిరణ్, ప్రసాద్, హనుమంతు, రాజు, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ప్రతినిధులు వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ సిటీ



ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పెయింటర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ శనివారం సాయంత్రం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గకాలనీలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ ఆరా తీశారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అర్హులైన వారిని లబ్ధిదారులు గుర్తిస్తూ, ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టి బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు అజీజా బేగం, సమ్రిన్ సుల్తానా లను కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. అనంతరం కలెక్టర్ దుబ్బ అభయహస్తం కాలనీని సందర్శించి ప్రభుత్వ అసైన్డ్ భూములను పరిశీలించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ అధికారి నివర్తి, మున్సిపల్ టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ తదితరులున్నారు.

## సివిల్ సర్వీసెస్ బ్యాచ్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రాజేశ్వరి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్, మెయిన్స్) బ్యాచ్ లో ప్రవేశం కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రాజేశ్వరి ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయల లోపు ఉండి, ఏదైనా గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ డిగ్రీ కలిగిన షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు (బిసిఇ, దివ్యాంగులు కలుపుకొని) నిరుద్యోగ అభ్యర్థులు జూలై 7, 2025 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 2025 - 26 సంవత్సరానికి గాను తెలంగాణ ఎస్సి, ఎస్టి స్టడీ సర్కిల్ - హైదరాబాద్ లో 10 నెలల వ్యవధికి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అందించడం జరుగుతుందని, జూలై 13వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాల కొరకు లో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు యోగ దోహదం

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న సిపి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు యోగ ఎంతో దోహదపడుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు.నిజామాబాద్ నగరంలోని ఆర్మూర్ రోడ్డు లో గల శ్రీరామ గార్డెన్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జీవితంలో ఒక భాగంగా యోగా ఉండాలని ఆయన సూచించారు. శారీరిక, మానసిక, ఆధ్యాత్మిక సమతుల్యతకు దోహదపడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుంది అన్నారు. యోగా అనేది శరీర దృఢత్వానికి మనసు ప్రశాంతతకు చాలా ఉపయోజనకరమైనదని సూచించారు. యూవత డ్రగ్స్ వాడకం తగ్గించాలని తెలియజేశారు. జూన్ 26న ఆంటీ డ్రగ్స్ డే రావడం, అదే నెలలో 21న యోగా రావడం మంచిదని అన్నారు. అనంతరం వివిధ రకాల యోగ ఆసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్ ) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) రాంచంధర్ రావ్, నిజామాబాదు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, జిల్లా వ్యాప్తంగా గల యువజన సంఘాలు, విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, క్రీడాకారులు, యోగా గురువులు సంగీత, డాక్టర్ తిరుపతిరావు, గంగాదాసు, వందన, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థుల యోగాసనాలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలం ఊట్పల్లి గ్రానంలోని ప్రాథమిక పాఠశాలలో 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఉపాధ్యాయులు ఎంబెల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ యోగేంద్ర కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా ఆచరణ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమారాధ,గ్రామ కార్యదర్శి సుభాష్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు పాండు ముదిరాజ్ పదవ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దివంగత కాంగ్రెస్ నాయకుడు పాండు ముదిరాజ్ పదవ వర్ధంతి సందర్భంగా ఫతేనగర్ హాలో నీ భగత్ సింగ్ పార్కులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదువుకోవాలని జీవితంలో పైకి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సూరజ్ తివారి, కే రాజు, కే రమేష్, నార్సింగ్ రావు, కిట్టు, మధు, ప్రకాష్ ముదిరాజ్, అస్లాం, శివ చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గురుకులాలు, ఆయుష్, పతంజలి యోగా కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా యోగా ప్రయోజనాలు, దానిపై అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు యోగా శిక్షకులు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... యోగాసనాలు అద్భుతమైన శక్తులను వెలికితీయడానికి దోహదపడతాయని తెలిపారు. పతంజలి మహర్షి యోగాను ఎనిమిది భాగాలుగా విభజించారని, వాటిలో మొదటిది ధ్యాన సాధనకు బాహ్యంగా సహాయపడితే, చివరి మూడు అంతర్గత శక్తులను వెలికితీయడానికి ఉపయోగపడతాయని వివరించారు. యోగా సాధకుడు ముందుకు అడుగు వేయాలంటే అహింస, సత్యం, బ్రహ్మచర్యం, దొంగతనం చేయకపోవడం, కోరికలను అదుపులో ఉంచుకోవడం వంటి ఐదు అంశాలను పాటించాలని శిక్షకులు సూచించారు.యోగాసాధన శరీరంతో చేయవలసి ఉంటుంది కాబట్టి శరీరం రోగాలకు గురికాకుండా ఆరోగ్యంగా, దృఢంగా ఉండాలని నొక్కి చెప్పారు. ప్రకృతిలో ఎలాంటి మార్పులు వచ్చినా తట్టుకునే శక్తి కలిగి ఉండాలని, వాంఛలు అదుపులో ఉండాలని పేర్కొన్నారు.ఆరోగ్యవంతమైన జీవితానికి యోగా ప్రతి వ్యక్తి మానసికంగా, శారీరకంగా మంచి ఫలితాలను పొందాలంటే పరిశుభ్రత, సంతృప్తి, సంయమనం, ధర్మశాస్త్రాల అధ్యయనం, ప్రతి చర్యను భగవత్ అర్పితం చేయడం వంటి ఐదు నియమాలను పాటించాలని సూచించారు.యోగా సాధనతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని, ప్రాణాయామం ఆరోగ్యకరమైన జీవన ప్రయాణానికి సోపానమని, ధ్యానం మానసిక దృఢత్వానికి ప్రాణమని, ఆరోగ్య సమాజం యోగా ద్వారానే సాధ్యమని వివరించారు. ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడి నుండి బయటపడాలంటే ధ్యానం ఒక్కటే మార్గమని, యోగా చేయడం ద్వారా రోగాలను దూరం చేయాలని పేర్కొన్నారు. సూర్య నమస్కారాలతో శరీరంలోని 638 కండరాలకు శక్తి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు,పీహెచ్‌సీ సిబ్బంది,విద్యార్థులు, పతంజలి యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సారంగపూర్ జైలులో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సారంగపూర్‌లోని కేంద్ర కారాగారంలో శనివారం ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.సూపరింటెండెంట్ చింతల దశరథం ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో పాటు 550 మంది ఆశ్రమవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ జలందర్ గౌడ్ యోగాసనాలు చేయించారు. శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించే దిశగా ఆయన చక్కటి శిక్షణ అందించారు.అంతేకాకుండా, శిక్ష అనుభవిస్తున్న వారి మనస్సును ధ్యానం వైపు మళ్లించేందుకు పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ మూవ్‌మెంట్ స్థాపకులు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ చెప్పిన ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అనే విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు మల్లు గౌడ్, పి.రజితవాణి, వెంకటేష్, మహేష్ హాజరయ్యారు. పతంజలి యోగా కేంద్రం తరపున జిల్లా ఇంచార్జి యోగా మాస్టర్లు సాయిలు, ప్రభాకర్, కిషన్, కేంద్ర కారాగారం నుండి డాక్టర్ దినేష్ గంగా సాయి సురేష్ బాబు,రాజశేఖర్ రెడ్డి, జైలర్లు ఉపేందర్ , అనిల్ కుమార్, డిప్యూటీ జైలర్లు మన్మథ రావు ,ఎం.అశోక్ కుమార్, నారాయణ, గార్డింగ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక బర్కత్పురాలో గల రోటరీ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని సభ్యులందరూ కలిసి ప్రముఖ ట్రైనర్ రోటరీ సీనియర్ మెంబర్ గోపాల్ సోని ఆధ్వర్యంలో యోగాసనాలు చేశారు. తదనంతరం ఫిజియోథెరపీ కన్సల్టెంట్ ఫర్ హెల్తీ లైఫ్ స్టైల్ అను అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఇన్చార్జి అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అగర్వాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సుకు ప్రముఖ మాస్టర్ ఇన్ ఫిజియోథెరపీ డాక్టర్ సలోని అఖిల్ షా హాజరై రోజువారి దినచర్యలో ప్రతినిత్యం ఏదో ఒక రకంగా మనకు ఏర్పడే నొప్పుల నివారణ కోసం సంబంధించిన కొన్ని ఆరోగ్య, ఎక్సర్సైజ్ చిట్కాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగారెడ్డి, కోశాధికారి భరత్ పటేల్, కార్యనిర్వాహాధికారి సతీష్ షహ, తదితర సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం"

### 26న జరిగే అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ప్రముఖ యోగ శిక్షకురాలు డాక్టర్ ఐశ్వర్య కాలే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించడానికి యోగా సాధనంగా ఉపయోగపడుతుందని ఈ నేపథ్యంలో ఈనెల 26న నిర్వహించే కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గోనలని ప్రముఖ యోగ శిక్షకురాలు డాక్టర్ ఐశ్వర్య కాలే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగరంలోని ఆరోగ్య రక్ష కేంద్రంలో ఈ నెల 26న ఆరోగ్యరక్ష, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజల్లో యోగా పై మరింత అవగాహన కల్పించే విధంగా పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆరోగ్యరక్ష నిర్వహకురాలు డాక్టర్ ఐశ్వర్య కాలే మాట్లాడుతూ యోగా సాధనతో మానసిక, శారిరక సమస్యలను పూర్తిగా అధిగమించవచ్చున్నారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, కార్యదర్శి వాలా బాలకిషన్, సూజాత రెడ్డి, మద్ది గంగాధర్, డాన్స్ మాస్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ.జయశంకర్ వర్ధంతిలో పాల్గొన్న ప్రిన్సిపాల్ సదానందం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అసంఖ్యాక పుస్తక రచన చేసి, తెలంగాణ సాహిత్యాన్ని అందించి, లక్షలాదిమంది యువకులను ప్రభావితం చేసి ,ఉద్యమం వైపుగా మరల్చి , ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్, ఆయన ఆశయాలను పాలక ప్రభుత్వాలు ఆచరణలో పెట్టి, అన్ని రంగాల్లో ప్రజలకు సేవలను అందించి, తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలను నెరవేర్చాలని, వారికి ఘన నివాళులు..



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
22-06-2025
7

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

**మాదకద్రవ్యాల నిర్మూలనతో సమాజ శ్రేయస్సు**

**మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి**

**ఏరియా జిఎం జి దేవేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

యోగాతో శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణం లోని సింగరేణి మైదానంలో సామూహిక యోగా సాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. అదే విధంగా అదే వేదికగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధ వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్‌లు హాజరయ్యారు. ముందుగా పతాంజలి చిత్రపటానికి పూలమా వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు అనంతరం యోగా గురువు శంకర్ సూచనలతో యోగ ఆసనాలు, యోగ విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, 2014లో ఐక్యరాజ్యసమితిలో యోగాను ప్రపంచ యోగ దినోత్సవంగా ప్రకటించడానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ సూచించిన మేరకు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా, గత 11 సంవత్సరాలుగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. యోగా మనస్సుకు ప్రశాంతతను, శరీరానికి దృఢత్వాన్ని ఇస్తుందన్నారు. నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ విలువైన భవిష్యత్తును, కుటుంబాల ఆనందాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల మహమ్మారిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అమ్మకం, సరఫరాకు సంబంధించిన అనుమానిత సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించడంలో ప్రజలు తమవంతు సహాయాన్ని అందించాలని కోరారు. యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ వీక్ లో భాగంగా, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణ లక్ష్యంతో పోలీస్ శాఖ ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తూ, సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడానికి ఎంతో ఉపయోగపడుతుందని, అందరూ ప్రతిరోజు కనీసం రెండు గంటలు సమయాన్ని కేటాయించి, ఆరోగ్యాన్ని పరిరక్షించుకొని, పరిపూర్ణ ఆయుష్ తో జీవించాలని సూచించారు. శారీరక ఆరోగ్యానికి యోగా ఎంత అవసరమో, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో సామాజిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సైతం అంతే ముఖ్యమని తెలిపారు. యోగా దినోత్సవం వంటి పవిత్రమైన



వేదికపై మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు సన్మానం నిర్వహించగా, అనంతరం అతిథులందరూ యోగ గురు శంకర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సివిల్ ఎస్ఈ రాము, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్, బిజెపి నాయకులు డివి దీక్షితులు, అందుగుల శ్రీనివాస్, సప్పిడి నరేష్, బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, ఓ రాజశేఖర్, ఎండి అబ్బాస్, వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు గురు ప్రసాద్, పోలీస్ సిబ్బంది, సింగరేణి అధికారులు, యోగా సాధకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు...

**ముఖ్య అతిథిగా ఏం పి ఈటెల రాజేందర్, రాజేశ్వర్ రావు..**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్‌పల్లి స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ఎన్.కె.ఎన్.ఆర్ గార్డెన్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా యోగాసనాలు నిర్వహించబడిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని యోగాభ్యాసంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ "యోగ మన భారతీయ సంప్రదాయానికి చిరునామా. ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ యోగాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి. యోగ ద్వార శరీరానికి చురుకుదనం, మనస్సుకు ప్రశాంతత కలుగుతుంది. యువత, పెద్దలు అందరూ యోగానికి ప్రాధాన్యత ఇవ్వాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు యువ మోర్చా నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశాభివృద్ధి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బిజెపి హయాంలోనే భారతదేశం అని రంగాల్లో సంపూర్ణ అభివృద్ధి సాధించిందని మోడీజీ 11 ఏళ్ల పాలన సుపరిపాలన అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ అన్నారు.
జైపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో శనివారం బిజెపి మండల అధ్యక్షులు దూట రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించినా సంకల్పసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2014లో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోడీ తన 11 సంవత్సరాల పాలనలో దేశాన్ని అన్ని రంగాల్లో సంపూర్ణ అభివృద్ధి సాధించేలా దేశ దశ దిశను మార్చారని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచి నిరుపేదలకు నేటికీ ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నాడని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి సాధ్యమని గ్రామాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు జాతీయ రహదారుల నిర్మాణం తోపాటు పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు ఆపరేషన్ సింధూర్ తో భారతదేశ సత్తా ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. తెలంగాణలో భవిష్యత్తులో బిజెపి దే అధికారం అని ఆయన స్పష్టం చేశారు.




జిల్లా వ్యాప్తంగా బిజెపిని డోలోపేతం చేసి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు సాధించి కాషాయ జెండాను ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దపల్లి పురుషోత్తం, నాయకులు రాజు, వెంకటేష్, భీంరాజు, సాయి, మొగిలి, చందు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని స్థలాల్లో యోగా వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు మండలం లోని పొన్నారం గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ పని స్థలాల్లో శనివారం యోగా వేడుకలు ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రారంభించి మాట్లాడారు. మానవులు తమ దైనందిన జీవితంలో ప్రతిరోజు యోగా సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు యోగా ను తమ దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. అనంతరం కూలీలకు యోగాసనాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తిరుపతి, బొజ్జ నాగయ్య, నల్లెల్లి సత్తయ్య, దొంతమాల వెంకటరాజు, బేర సుజాత, బొజ్జ రాజమణి, నల్లెల్లి లక్ష్మి. బేర దీప, కుంటాల మల్లయ్య, వినోద లు పాల్గొన్నారు.

# రైతు భరోసాలో రైతుల ఖాతాలలో నగదు జమ

**జిల్లా వ్యవసాయ అధికారి కల్పన**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా 1 లక్షా 44 వేల 307 రైతుల ఖాతాలలో 165 కోట్ల 53 లక్షల 14 వేల 87 రూపాయలు జమ చేయడం జరిగిం దని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా, 1 లక్షా 48 వేల 890 మంది రైతులకు సంబంధించిన 189 కోట్ల 70 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 44 వేల 307 రైతుల ఖాతాలలో 165 కోట్ల 53 లక్షల 14 వేల 87 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

# ఆర్డీవో కార్యాలయంలో తహసిల్దార్ ల సమావేశం..




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మంచిర్యాల ఆర్టీవో కార్యాలయంలో బిఎల్ఓ బూత్ లెవెల్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించేందుకు నియోజకవర్గంలోని తహసిల్దార్లకు ఆర్టీవో గూడూరి శ్రీనివాసరావు ముఖ్య సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జూలై నెలలో మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు బిఎల్ఓ కు ప్రత్యేక ట్రైనింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి ఒక్క తహసిల్దార్ ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డిఓ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గడియారం శ్రీహరి, మంచిర్యాల తహసిల్దార్ రఫ్ఫుత్ హుస్సేన్, దండపల్లి తహసిల్దార్ రోహిత్ దేశ్పాండే, లక్షట్ పేట్ డిప్యూటీ తహసిల్దార్ శ్రావణి, హాజీపూర్ డిప్యూటీ తహసిల్దార్ అతీష్ కుమార్, నస్పూర్ డిప్యూటీ తహసిల్దార్ హరిత, డిప్యూటీ తహసీల్దార్లు ప్రసాద్, వరలక్ష్మి లు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**ఆయుష్ వైద్యాధికారి నీరజ**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్య సాధన కోసం యోగాను తమ దినచర్యలో భాగం చేసుకుని ప్రతిరోజు యోగ సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి నీరజ అన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక వత్తిడులు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారన్నారు. అనంతరం యోగాసనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సుమతి, యోగ మాస్టర్ కొంపెల్లి రమేష్ కుమార్, బిజెపి నాయకులు రామటింకి దుర్గరాజు, చంద్రమౌళి, కోలేటి శివ, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగ దినోత్సవంను పురస్కరించుకొని ఏరియా లోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో, జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం యోగ కార్యక్రమాలు నిర్వహించారు. జిఎం కార్యాలయంలో అంతర్జాతీయ యోగా కార్యక్రమాలను ఏరియా జిఎం జి దేవేందర్ ప్రారంభించి మాట్లాడారు. మానవులు తమ దైనందిన జీవితంలో ప్రతి రోజూ ఒక గంట సమయాన్ని కేటాయించి యోగ సాధన చేయాలని, తద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సింగరేణి సంస్థ మూడుపువ్వులు, ఆరుకాయలుగా ఉత్పత్తి ఉత్పాదకత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, సీని యర్ పిఓ శంకర్, అధికారులు, ఉద్యోగులు , యోగ మాస్టర్ ముల్కల శంకర్ లు పాల్గొన్నారు.

**లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో..**

11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగ కార్యక్రమాలను లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు స్వరూప రాణి- దేవేందర్ ప్రారంభించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ దిన చర్యలో యోగాను భాగం చేసుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సభ్యులు యోగ మాస్టర్లు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్ బియ్యం పట్టివేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



జిల్లా పౌరసరఫరాల శాఖ మహబూబాబాద్ కు అక్రమంగా ప్రజా పంపిణీ సంబంధించిన బియ్యాన్ని కార్డ్ హోల్డర్ దగ్గర కొంతమంది మధ్యవర్తులు కొనుగోలు చేసి దాన్ని అక్రమంగా నల్ల బజారుకు దారి మళ్లిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి వారి సిబ్బంది గార్ల పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి ఫిర్యాదు చేశారు. అలాగే ఈ మధ్యవర్తులులు ఎవరైతే ఉన్నారో వారు ఖమ్మం జిల్లా కారేపల్లికి సంబందించిన వారిగా తెలిసింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే బియ్యాన్ని కార్డు దారుల ద్వారా కొనుగోలు చేస్తున్నారని తెలిసి గార్ల పోలీస్ స్టేషన్ వారు ప్రత్యేక ద్వారా శనివారం పోలీసు వారు, జిల్లా పౌరసరఫరాల అధికారి వారి సిబ్బంది చాకచక్యంగా గార్ల మండలం సూర్యతండ లో భూక్య గంగ భర్త వెంకట్ రాం ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసు శాఖ, పౌరసరఫరాల శాఖ వారు పట్టుకున్నారు. పోలీసులు వస్తున్న సమాచారాన్ని పసిగట్టి అక్రమార్కులు తప్పించుకున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకొని ఎం. ఎల్. ఎస్ పాయింట్ కి తరలించారు. బాధ్యులైన భూక్య గంగా భర్త వెంకట్ రాం పై కేసు నమోదు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే విధంగా దీనిపై సమగ్ర నివేదిక జిల్లా కలెక్టర్‌కి అందించి వారి ఆదేశాల మేరకు శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందులో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేం కుమార్, డి టీ రమేశ్, ఎ.ఎస్.ఐ రవీందర్, ఎం.డి సిరాజ్ పాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

స్వరాష్ట్రమే లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతిన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ ప్రొఫెసర్ జయశంకర్ తాత్కాలిక చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు ఓ రాజశేఖర్, బండారి సూరిబాబు, తోట సురేందర్, బట్టు రాజ్ కుమార్, బర్ల సదానందం, బెల్లం అశోక్, పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## యోగాతో మానసిక శారీరక దృఢత్వం

### జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ దినోత్సవం

వర్ధన్నపేట,జూన్21,టైమ్స్ ఆఫ్ వార్త:




అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 21 జూన్ శనివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో పాటు ఎన్సిసి క్యాడెట్లు కలిపి సుమారు రెండు వందల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల ఎన్సిసి ఆఫీసర్ ఎన్.మనుజేందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.కుమారస్వామి ఆధ్వర్యంలో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్, బ్యాలా బెట్రీస్ లు మాట్లాడుతూ మనసుకు,శరీరానికి స్వస్థత చేకూర్చేదే యోగ అని, ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, కుమారస్వామి, దేవయ్య, లలిత్ కుమార్, కళ్యాణి, సునీత, రోహిణి, మంజు సుప్రియ, జిని, ప్రియదర్శిని, డి.రాజకుమారి, ఎండి రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, జి.సురేష్, సుధా, గాయాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.




# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### వర్ధన్నపేట ఏసీపి నర్సయ్య

వర్ధన్నపేట,జూన్21,టైమ్స్ ఆఫ్ వార్త:

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య అన్నారు. జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుపుతున్న అవగాహన సదస్సులో భాగంగా శనివారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ విని యోగం సమాజంలో అతి పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వలన మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిశితంగా పరిశీలిస్తుండాలని కోరారు. మాదక ద్రవ్యాల అమ్మకాలు, వినియోగం వంటివి గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ వినియోగంపై యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. అలాగే యువతలో మార్పు తీసుకురావడం ద్వారానే డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం సీఐ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... గంజాయి హెరైన్, నార్కోటిక్స్ యొక్క




దుష్పరిణామాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్, ఎన్సిసి ఆఫీసర్ ఎన్.మనుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, కుమారస్వామి, దేవయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలని బస్ స్టాప్ లో సంతకాల సేకరణ..

### సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోనీ బాలానగర్ మండలం లో శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలి అని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శోభన బస్ స్టాప్ లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతు శోభన బస్ స్టాప్ లో రోజు వందలాది మంది రోడ్లు దాటుతుంటారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక రోడ్ క్రాసింగ్ చాలా దూరం ఉండటం తో బ్రిడ్జి ఎక్కి క్రాస్ చేస్తూ చాలా ఇబ్బందిలు పడుతున్నారు. ఇప్పటి వరకు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది క్షత గాత్రులు అయినారు. రాజుకాలని లోనీ వార్డ్ ఆఫీస్ దగ్గర ప్రభుత్వ స్కూల్ కీ ఫతేనగర్, గౌతమ్ నగర్, శోభన కాలనీ నుండి వస్తుంటారు. పిల్లలు ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక పోవడం తో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. జీ హెచ్ ఎం సి నుండి వచ్చిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నీ అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పిరోజ్ గూడ లో ఎవరికీ ఉపయోగం కానీ ప్రాంతంలో నిర్మాణం చేసి ప్రభుత్వ ధనం నిర్వీర్యం చేశారు అని ఆరోపించారు. వెంటనే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలని హెచ్చరించారు. లేని పక్షం లో ప్రజలను వివిధ రాజకీయ పార్టీ లను




కలుపుకొని ఆందోళన పోరాటాలు చేస్తాం అని హెచ్చరించారు. ప్రజా పాలన అంటే ప్రజలకు అవసరం అయిన వాటిని నిర్మాణాలు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ బాలా నగర్ మండల కమిటీ సభ్యులురాలు ఏ.విజయ, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

### పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు కృతజ్ఞతలు.. వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



హోప్ ఆఫ్ హాంగర్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో చేపట్టిన ప్రాజెక్ట్ నారీ తేజం కార్యక్రమంలో భాగంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. మా డివిజన్ లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని అటువంటి వారికి అండగా నిలుస్తూ ప్రాజెక్ట్ నారీ తేజం లో భాగంగా నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్న హోప్ ఆఫ్ హాంగర్ బృందాన్ని అభినందించారు. ఆలేఖ్య మాట్లాడు తూ సమాజంలో కటిక దరిద్రం అనుభవిస్తూ, ఆకలితో అలమటిస్తూ, నిత్యం గడ్డు పరిస్థితులు ఎదుర్కొటున్న పేదవారిని చూసి అటువంటి వారికి ఎలాగైనా సాయం చేయాలన్న చిన్న కోరికతో మొదలైన ఈ సేవా కార్యక్రమాలు అందరి సహకారంతో సంస్థగా ఏర్పడి ఇప్పుడు ఎక్కువ మందికి సేవా చేసే అవకాశం వచ్చిందని అన్నారు. వెన్నంటే ఉంటూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, సహకారం అందించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, వెంకటేశ్వరరావు, షౌకత్ అలీ మున్నా, మీరయ్య, ప్రభాకర్, మల్లేష్, రాక్ టెక్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సభ్యలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ కౌశిక్‌రెడ్డి అరెస్టు, బెయిల్

మొదటి పేజీ తరువాయి)..



నినాదాలు చేశారు. ఈలోగా న్యాయవాదులు కౌశిక్‌రెడ్డికి బెయిల్ పిటిషన్ కోర్టులో సమర్పించారు. ప్రాసిక్యూషన్ విభాగం తరపున, కౌశిక్ రెడ్డి తరఫున వాదనలు విన్న అనంతరం కాజీపేట రైల్వే కోర్టు న్యాయమూర్తి కొద్దిసేపు విరామం తర్వాత బెయిల్ ఇస్తున్నట్లు ఆదేశాలు వెలువరించారు. కౌశిక్ రెడ్డిని సొంత పూచీకత్తుపై విడుదల చేస్తున్నట్లు తీర్పు చెప్పా రు. అంతకుముందు సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో కౌశిక్‌రెడ్డిని ఉంచిన సందర్భంగా బిఆర్‌ఎస్ శ్రేణులు పెద్దఎత్తున చేరుకొని అతనితో మాట్లాడడానికి విశ్వప్రయత్నం చేశారు. అయితే, పోలీసులు అందుకు అం గీకరించక పోవడంతో పోలీసులతో బిఆర్‌ఎస్ శ్రేణు లు వాగ్వాదానికి దిగారు. కక్షపూరితంగానే కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు..

### పాల్గొన్న పోలీస్ అధికారులు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో సాముహిక యోగా కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 82-ఏళ్ల యోగ గురువు బాబురావు హాజరై, పోలీస్ అధికారులచే యోగ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లడుతూ ప్రతీ ఒక్కరూ నిత్య జీవితంలో యోగాకు రోజుకు ఒక్క గంట సమయం కేటాయిస్తే ఏలాంటి జబ్బులు దరిచేరవని యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఈ యోగా ద్వారా భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించదని అన్నారు. నేటి జీవితంలో పోలీస్ వ్యవస్థలో పని చేయుచున్న ఉద్యోగులు ఒత్తిడ్డికి లోనవకుండా ఉండటానికి యోగా ఆరోగ్య ప్రధాయినిగా నిలుస్తున్నదని, దీనిని అందరూ ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా శిక్షణ ఆచరించి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. ఇందులో ఎస్ఐ సరితా రెడ్డి, హాజీ మియా, నర్సింహులు, పిఎస్ఐలు వెంకటేశం, వినోద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు...

## విద్యుత్ ఉద్యోగులకు 2శాతం డిఎ

మొదటి పేజీ తరువాయి)..

రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ తీవ్రంగా పెరగనుందన్నారు. రాష్ట్రంలో 2029-30 నాటికి 26,299 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడనుందని, 2034- 35 నాటికి 33,773 మెగావాట్ల డిమాండ్ ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నివేదిక ఇచ్చిందని వివరించారు. భవిష్యత్తు డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటినుంచే రాష్ట్ర ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2025 తీసుకువచ్చి 2029 -30 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఒక ఆదర్శ కుటుంబం అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, 1104 యూనియన్ నేత సాయిబాబా, 327 యూనియన్ నాయకులు శ్రీధర్ , పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుడు బేసిరెడ్డి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకుడు శ్యామ్ మనోహర్, 1535 యూనియన్ నాయకులు వజీర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు సత్యనారాయణ, టిఆర్‌వికెఎస్ యూనియన్ నాయకులు కరెంటు రావు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజల మన్ననలను పొందాలి

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

పౌర హక్కుల దినోత్సవాలను విజయవంతం చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నెలకొని ఉన్న ఎస్సీ ఎస్టీ పెండింగ్ కేసుల పరిష్కారం కోసం అధికారులు మానవ దృక్పథంతో కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంటయ్య పోలీస్ శాఖ వారి వందన స్వీకారం స్వీకరించారు. తదనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్, కమిటీ సభ్యులతో కలసి వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రతి జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై నమోదు అవుతున్న కేసులను సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేగాక వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాన్ని నిర్వహించాలని ఆయన ఆదేశించారు.
ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేసి ప్రజలకు నాయ్యం జరిగేలా చూడాలన్నారు. మానవ సేవయే మాధవ సేవగా ఆత్మగౌరవం తో పని చేయాలన్నారు వివిధ శాఖలకు కేటాయించిన వాటాలకు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు. కుల ధ్రువీకరణ పత్రాలు,తదితర



జారీ చేసే విషయంలో అలసత్వం వహించరాదన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకి కేసులు తదితర సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఎస్సీ ఎస్టీ లకు సరైన న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్(ఆర్.ఓ.ఆర్) పాటించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఆర్.ఓ.ఆర్ పాటించకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ...జిల్లాలో వివిధ శాఖలలో ఉన్న ఎస్సీ, ఎస్టీకు సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగిందని కమీషన్ కు తెలిపారు. కమీషన్ చెప్పిన సూచనలు, సలహాలు తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. ముందుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు భువనగిరి పట్టణంలోని సింగన్న గూడెంలో గల అంబేద్కర్ భవనాన్ని సందర్శించి,నిర్మాణ పనులను పరిశీలించారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. భువనగిరి పట్టణంలోని డా,, బి ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళాలు అర్పించారు. బోనగిరి లోని అంబేద్కర్ నిర్మించాల్సిన అంబేద్కర్ జంక్షన్ ని సత్వరమే పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులతో కోరారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , సభ్యులు రాంబాబు నాయక్, కొనకాటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, రేణుకుంట్ల ప్రవీణ్ లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఘనంగా శాలువాతో సత్కరించి మెమొంటోలు అందజేశారు.ప్రజల నుండి వచ్చినఫిర్యాదులను ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ స్వయంగా స్వీకరించారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, రేణుకుంట్ల ప్రవీణ్, కొనకాటి లక్ష్మీనారాయణ, జడ్పీ సీఈవో శోభ రాణి, భువనగిరి , చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి , జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ( ఇంచార్జ్ గిరిజన సంక్షేమ శాఖ) అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
22-06-2025



# నిబద్ధత గల జర్నలిస్ట్ ఎండి మునీర్

**మూగబోయిన కష్టజీవుల గొంతుక**

**ఆయన సేవలు మరువలేనివి**

**పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వార్తే ప్రజలు, ప్రజలే నా జీవితం అని భావించిన నిబద్ధత గల సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమ నేత ఎండి మునీర్ అని పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, పలువురు సీనియర్ పాత్రికేయులు తెలిపారు. శనివారం పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమ నేత ఎండి మునీర్ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోనే జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై, ముందుగా మునీర్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, మునీర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు, కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, కలం యోధుడిగా నాలుగు దశాబ్దాల పాటు ప్రజల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన హక్కుల నేత అని, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సింగరేణి జంగు సైరన్ గా సకలజనుల సమ్మెకు సింగరేణి జేఏసీ చైర్మన్ గా మునీర్ కార్మిక గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని, జర్నలిస్టుల హక్కుల కోసం ప్రభుత్వాలు ప్రశ్నించిన కలం కార్మిక నేత అని, దొరల అహంకారానికి వ్యతిరేకంగా విద్యార్థి దశ నుండి ఉద్యమించిన ఉద్యమ సూర్యుడని, ప్రజా సమస్యలపై పోరాడిన పిడికిలెత్తి పోరాడిన ప్రజల మనిషి అని మునీర్ సేవలను కొనియాడుతూ, ఆయనతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు, పలువురు నాయకులు మాట్లాడుతూ, బొగ్గు పేల్లకు గొంతుక ఉంటే ముందు పిలిచే పేరు మునీర్ అని కొనియాడారు. జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన మునీర్ కమ్యూనిస్టు వాదిగా చిన్నతనం నుంచే బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించారు. మునీర్ నైతికతకు నిబద్ధతకు కట్టుబడి, ఆ కాలంలో తన కుటుంబ పోషణకు ఆర్థిక అవసరమైన సింగరేణి ఉద్యోగాన్ని వదిలిపెట్టి, ప్రవృత్తి అయిన కలమును వృత్తిగా చేపట్టి, ప్రజా కార్మిక సమస్యలపై గలమెత్తిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కోల్ బెల్ట్ ప్రాంతాలలో ఆ కాలంలో ప్రజాపక్షం న నిలబడే పత్రికల కోసం పనిచేయాలనే ఆరాటం కలిగి ఉండి, ఒక దశలో పత్రికా యాజమాన్యాలు సైతం కోల్ బెల్ట్ జిల్లాలలో మునీర్ అనబడే వ్యక్తి మా పత్రికలో పని చేస్తే మా పత్రిక సర్కులేషన్ పెరుగుతుందని నమ్మిన నిబద్ధత గల జర్నలిస్ట్ మునీర్ అని తెలిపారు. కమ్యూనిస్టు వాదిగా, సమాజ సేవకుడిగా ప్రజల అవసరాలను తీర్చే వ్యక్తిగా, సింగరేణిలో ఎంతోమందికి ఉద్యోగ కల్పనలో సహాయపడే వ్యక్తిగా ప్రజా జీవితంలో గొప్ప విశిష్టమైన పాత్ర పోషించిన లేని లోటు జర్నలిస్టుగా పాటు ప్రజలకు సమాజానికి తీరని లోటు అని తెలిపారు. పట్టణంలో ప్రెస్ క్లబ్ స్థాపనలో ఆయన ముఖ్యపాత్ర పోషించారని గుర్తు చేశారు. క్లబ్ స్థాపించడానికి ఆయనే ప్రధాన కారణమని, ఆయన లేకపోతే ఈ స్థాయిలో ప్రెస్ క్లబ్ అభివృద్ధి సాధించేది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మునీర్ సోదరుడు ఎండి సంధాని, మిత్రులు, అభిమానులు ఎండి అబ్బాస్, సీనియర్ పాత్రికేయులు హెచ్ రవీందర్, పరంధామ్, గజ్జెల చందర్, బొడ్డు మల్లేష్, ఎండి నజీర్, రహమత్ ఖాన్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త...

**తక్కువ ఖర్చు - ఎక్కువ ప్రయాణం**

**కేవలం రూ. 500కే నాలుగు ఆధ్యాత్మిక కేంద్రాలు..**

**కూకట్ పల్లి ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజి..**




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి ప్రాంతం వాసులు శంషాబాద్ పరిధిలోని నాలుగు ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రాల సందర్శనకు కూకట్ పల్లి ఆర్టీసీ ఒక రోజు తీర్థ యాత్ర- ప్రత్యేక ప్యాకేజిని ప్రకటించింది. పెద్ద వాళ్లకు 500రూ, పిల్లలకు 300 రూ, గా నిర్ణయించారు. ఈ మేరకు కూకట్ పల్లి డిపో మేనేజర్ డి. హరి ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ నెల 27 న ఉదయం 8:30 గంటలకు కేపిహెచ్ బి కాలనీ బస్టాప్ నుంచి లక్జరీ బస్సు బయలుదేరుతుంది. 1) పద్మ నాభ స్వామి ఆలయం, ( కొత్తూరు ), 2) సమతామూర్తి టెంపుల్ ( ముచ్చింతల్ ), 3)సీతారామ స్వామి ఆలయం ( అమ్మపల్లి ), 4 వెండికొండ సిద్దేశ్వరస్వామి ఆలయం ( శంషాబాద్ ), ఈ నాలుగు ఆధ్యాత్మిక కేంద్రాల సందర్శన కేవలం, రూ 500 లకే కూకట్ పల్లి ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సు లను ఏర్పాటు చేశారు.. ఇంత మంచి సువర్ణవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు, 6301400074, 9177155057 ఫోన్ నెంబర్స్ లలో సంప్రదించాలని కూకట్ పల్లి డిపో మేనేజర్ డి. హరి తెలియజేసారు..

## సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కళ్యాణిఖని సింగరేణి ఉన్నత పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం నిర్వహించబోయే స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఆవిర్భవించి దేశానికి వెలుగులు పంచుతూ ఉద్యోగుల కుటుంబాలు ఉన్నత శిఖరాగ్రానికి చేరడానికి విద్యా అవసరమని భావించిన అప్పటి సీఎండి బి.ఎన్.రామన్ ఆలోచనల నుండి మొట్టమొదటిగా ప్రారంభించుకున్న మందమర్రి కళ్యాణిఖని ఏరియాలోని సింగరేణి ఉన్నత (ఎయిడెడ్) పాఠశాల 50 సంవత్సరాల స్వర్ణోత్సవ ఉత్సవాలకు సిద్ధమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఎన్ రామన్ ఆలోచనలతో పుట్టుకొచ్చిన విద్యా బోధన విధానం మధ్యలో తగ్గినప్పటికీ ప్రస్తుత చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ నేతృత్వంలో కార్పొరేట్ విద్యాసంస్థలు అందించలేని అప్గ్రేడ్ కోర్సులను అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాముఖ్యతనిస్తూ వారు ఆర్థికంగా, వ్యాపార రంగంలో, విద్యారంగంలో పట్టు సాధించే విధంగా వివిధ కోర్సులను ప్రవేశపెడుతున్నారన్నారు. రియల్ ఉమెన్ ఎంపవర్మెంట్ నినాదంతో విద్యారంగంలో మహిళలను చైతన్య పరుస్తున్నారని చెప్పారు. మారుమూల ప్రాంత ప్రజలకు కూడా నామ మాత్రపు ఖర్చులతో విలువైన విద్యను అందించాలని సింగరేణి సంకల్పిస్తుందని ప్రస్తావించారు. సీబీఎస్సీ విద్యను సింగరేణి పాఠశాలలో లాంచనంగా ప్రారంభించి అన్ని పాఠశాలలకు విస్తరించే యోచనలో యాజమాన్యం ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచాన్ని శాసించే దిశగా ఏఐ టెక్నాలజీ వృద్ధి చెందుతున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి పాఠశాలల్లో తీసుకువచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని ఉద్ఘాటించారు. మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిన బోధనలు అందిస్తున్న ఉపాధ్యాయుల అసౌకర్యాలను గుర్తించి వారికి తగు న్యాయం జరిగే విధంగా సీఎండీ దృష్టికి తీసుకువెళ్లినట్టు వెల్లడించారు. వారికి సింగరేణి సంస్థ అందిస్తున్న సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ ఇంటర్ డిగ్రీ పీజీ మహిళా కళాశాలలోని విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారని కొనియాడారు. పట్టభద్రులు, అర్హులైన అభ్యర్థులను ఉపాధ్యాయులుగా ఎంచుకొని బోధనలు సాగిస్తున్న సింగరేణి పాఠశాలల్లో కంప్యూటర్ సైన్స్ డిజిటల్ ల్యాబ్ లతో పాటు స్వచ్ఛమైన మినరల్ వాటర్ ప్లాంట్ సౌకర్యం, ఉచిత భోజనం, ఉచిత యూనిఫాం, ఉచిత పుస్తకాలు అందిస్తూ పచ్చని చెట్లు, వెలుతురు ప్రసరించే తరగతి గదులు విశాలమైన పది ఎకరాల స్థలంలో ప్రకృతి ఒడిలో విద్య బోధన అందించే పాఠశాలలు కేవలం సింగరేణికి మాత్రమే సొంతమని గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పురుషోత్తం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## మానవ ఆనందకర జీవితానికి యోగా ముఖ్యమైనది

**మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మానవ ఆనందకర జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదా యం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్, ఎసిపి ప్రకాష్ లతో కలిసి హాజరై వ్యాయామం, యోగా చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక పరిపూర్ణత, శారీరక ఆరోగ్యం కలుగుతుందని, మానవ జీవితంలో ప్రతి రోజు యోగా, వ్యాయామానికి కొంత సమయం కేటాయించు కోవాలని తెలిపారు. యోగా ప్రపంచానికి భారతదేశం అందిం చిన గొప్ప వరమని, ఒత్తిడి, ఆందోళనలతో సతమతమవుతున్న ప్రస్తుత యువత వారి దినచర్యలలో యోగా ను భాగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా సమతుల్యం సాధిస్తారని, ఎన్నో సమస్యలకు యోగ పరిష్కారం చూపుతోందని తెలిపారు. యోగా కు ఎలాంటి వివక్షత ఉండదని, ప్రతి ఒక్కరు యోగా చేయాలని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండ టంలో మనిషి మానసిక స్థితిని మెరుగుపరుచుకుని దృఢంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందని తెలిపారు. శరీరంలో, జీవనశైలిలో మార్పులు సంభవిస్తాయని, అసంక్రమణ వ్యాధుల నుండి కాపాడు కోవడంలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి దినం యోగా చేయడం పిల్లలకు అలవాటు చేయాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాంగణంలో

# రెడ్ క్రాస్ సొసైటీకి స్థలమా?

- ఇప్పటికే కబ్జాకు గురైన 3 ఎకరాల ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమి
- కబ్జాకు గురైన భూములపై హైకోర్టులో కేసులు
- కళాశాల గ్రౌండ్‌లో అన్యక్రాంతంగా వెలసిన డబ్బాలు
- రెడ్ క్రాస్ కు కోట్ల రూపాయల స్థలం కేటాయిస్తే? సీనియర్ సిటిజన్లు, వాకర్లు, క్రీడాకారులకు ఇక్కట్లే?

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి







చారిత్రాత్మక భువనగిరి జిల్లా కేంద్రంలో 1404 ఫస్లీ లో నాటి ప్రభుత్వాలు 12 ఎకరాల 06 గుంటల పట్టా భూములను సేకరించి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతో పాటు, ఉన్నత పాఠశాలను స్థాపించింది. అప్పట్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకైక ప్రభుత్వ ఉన్నత పాఠశాల భువనగిరిలో ఉండేది. తదనంతరం నల్గొండ జిల్లా కేంద్రంలో అప్పట్లో ప్రభుత్వం మరొక ఉన్నత పాఠశాలను నెలకొల్పింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భువనగిరిలో ప్రభుత్వ జూనియర్ (బాలుర, బాలికల) కళాశాలతో పాటు,ఒకేషనల్ కోర్సుల ప్రవేశాలను మంజూరు చేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలను విస్తరింప చేసింది.

ఈ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన వారేందరో గొప్ప గొప్ప స్థాయిలో ఎదిగి దేశ విదేశాలలో ఉంటున్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న దశలో అమెరికా కు చెందిన ఎన్ఆర్ఐ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల, జూనియర్ కళాశాలల భవన సముదాయాలలో రాష్ట్ర ప్రభుత్వంతో అనుమతితో నూతన జూనియర్ కళాశాల భవనదితో పాటు ప్రభుత్వం నిధులతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల భవనాలను నిర్మించారు. గ్రంధాలయ భవనాన్ని ప్రభుత్వ, దాతల నిధులతో నిర్మించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 12 ఎకరాల ఆరు గుంటల భూమి సర్వే నెంబర్ 138/ఆ లో ఎకరాల 4- 16 గుంటలు,1051 లో 37 గుంటలు,1052 లో 2 ఎకరాల 24 గంటలు, 1053 లో రెండు ఎకరాలు 25 గుంటలు, 1054 లో 1- 14 గుంటల పట్టా భూములు ఉండాల్సి ఉంది. అన్ని విద్యాసంస్థలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థుల క్రీడా ప్రాంగణాల ఏర్పాటు కోసం సేకరించిన భూముల పరిరక్షణ కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకపోక పోవడంతో అన్యక్రాంతమౌత్ వస్తున్నాయి. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్, బోర్డ్ ఆఫ్ సెకండరీ, విద్యాశాఖ అధికారుల అలసత్వం కారణంగా నగర నడిబొడ్డు లో ప్రభుత్వం విద్యాసంస్థల వ్యాప్తి కోసం సేకరించిన 12 ఎకరాల 06 గుంటల భూమి, ప్రస్తుతం 9 ఎకరాల 12 గంటల భూమి మాత్రమే మిగిలి ఉన్నదని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టైమ్స్ ఆఫ్ వార్తతో తెలిపారు. అంతేగాక జూనియర్ కళాశాల రంగడంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అనుమతి లేకుండా రాజకీయ నాయకుల అండతో వందల సంఖ్యలో డబ్బాలు వెలిసిన తొలగించే ధైర్యం ప్రభుత్వ అధికారులు లేకపోవడంతో వారు దర్జాగా ప్రధాన రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటూ చలామణి అవుతున్నారని రాజకీయ నాయకులు ఆరోపిస్తున్నారు. భువనగిరి పట్టణ ప్రధాన రోడ్డు వెడల్పులో భాగంగా అప్పటి ఎమ్మెల్యే అక్రమంగా నిర్మించిన డబ్బాలను తొలగించి జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ నిర్మాణానికి పూనుకున్నారు. అయితే మిగిలి ఉన్న రోడ్ వెడల్పు పనులు నత్త నడకన కొనసాగటం, అంబేద్కర్ చౌరస్తా ను 72 ఫీట్ల రేడియస్ లో నిర్మించాల్సిన జంక్షన్‌ను నిర్మించకపోవడంతో తొలగించబడ్డ డబ్బాలు యధావిధిగా జూనియర్ కళాశాలకు చెందిన విలువైన భూముల్లో దర్శనమివ్వడంతో భువనగిరి ప్రధాన రోడ్లన్నీ డబ్బాలమయంగా మారాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అన్యాక్రాతంగా తమ స్థలంలో వెలిసిన డబ్బాలను తొలగించాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్థానిక పోలీసులకు, మున్సిపల్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులకు గతంలో ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడు లేకపోవడంతో వివిధ రాజకీయ నాయకుల అండతో తొలగించబడ్డ డబ్బాలు పక్క డబ్బాలు మళ్లీ దర్శనమిస్తున్నా అని ఆయన వాపోతున్నారు. కబ్జాలకు గురైన భూమిపై హైకోర్టులో ఎస్ ఏ ఎస్ నెంబర్ 510/2001 ద్వారా కేసు నడుస్తుంది. ఈ క్రమంలో పోలీస్ మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులు సహకరిస్తే అక్రమణలు తొలగించబడతాయని జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ తెలుపుతున్నారు. ఇది ఇలా ఉండగా జూనియర్ కళాశాల విద్యాసంస్థల ప్రాంగణంలో గతంలో ప్రభుత్వం ప్రాక్టికల్ క్లాసులకోసం నిర్మించిన భవనాలలో జిల్లా కోర్టును రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో లీజ్ ప్రాతిపదికన ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల గ్రౌండ్లో పూర్వ విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు ప్రతి ఉదయం, సాయంత్రం వాకింగ్ కోసం వందలాది మంది గ్రౌండ్లో దర్శనమిస్తుంటారు, అంతేగాక ప్రభుత్వం నిర్వహించే ఏ క్రీడల పోటీలు గానీ, టోర్నమెంట్స్ గానీ జూనియర్ కళాశాల గ్రౌండ్ లోనే నిర్వహించ బడుతుంటాయి. నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చొరవతో జూనియర్ కళాశాల గ్రౌండ్ ను వేలాది టిప్పర్లమట్టి తో లెవెల్ చేసి మినీ స్టేడియం నిర్మాణం కోసం కృషి చేసిన విషయం తెలిసిందే. అయితే 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అతను ఓడిపోవటం, భువనగిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అప్పట్లో జూనియర్ కళాశాల గ్రౌండ్ ను మినీ స్టేడియంలో ఫుట్ బాల్ గ్రౌండ్, క్రికెట్ గ్రౌండ్, శటిల్ గ్రౌండ్, వివిధ రకాల క్రీడా స్థలాలతో కూడిన సముదాయాన్ని నిర్మించేందుకు సమగ్ర నివేదికలను గతంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సిద్ధం చేసిన విషయం పట్టణ ప్రజలకు విధితమే. ఇది ఇలా ఉండగా అనేక రాజకీయ కారణాలతో జూనియర్ కళాశాల గ్రౌండ్.. కాలానుగుణంగా గ్రౌండ్ గానే మిగిలిపోయింది. ఈ నేపథ్యంలో భువనగిరి జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల సముదాయాల, క్రీడా స్థలాలలో రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ స్థలం కేటాయించనున్నారని సమాచారం తెలుసుకున్న, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్టం కపిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా నాయకులు పాదరాజు ఉమా శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్ రత్నపురం శ్రీశైలం, సంతోష్, తిరుమలేష్, ఉషా కిరణ్, పెంట బోయిన నాగరాజు, నాగు వినోద్, తుమ్మల నగేష్, పృథ్వీ రాజు తదితరులు కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇటీవల కలిసి ఆక్షేపణ వినతి పత్రాన్ని సమర్పించారు. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కలిగి ఉన్న విద్యా సంస్థలకు చెందిన సుమారు మూడు ఎకరాల భూమి అన్యక్రాంతమైనప్పటికీ పట్టించుకునే ప్రభుత్వ అధికారులు కరువయ్యారని వారు జిల్లా కలెక్టర్ తో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని వారు వాపోయారు, యాదాద్రి జిల్లా కేంద్రంలో నిర్మించాల్సిన మెడికల్ కళాశాలను యాదగిరిగుట్టకు తరలించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇప్పటికే బీసీ గురుకుల డిగ్రీ కళాశాలను ఆలేరు నియోజక వర్గం తరలించడం జరిగిందని., మోటకొండూర్ లోని గురుకుల జూనియర్ కళాశాలలో ఒక గ్రూపును తొలగించడం జరిగిందని, భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో ప్రజా ప్రతినిధులు, విఫలమవుతున్నారని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో భువనగిరి పట్టణంలో కలిగి ఉన్న ఏకైక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అక్రమంగా వెలిసిన ఆక్రమణలను తొలగించకుండా, కబ్జాలకు గురైన సుమారు మూడు ఎకరాల భూమిని సర్వే చేసి తిరిగి స్వాధీనం చేసుకోకుండా, క్రీడల కోసం ఏర్పాటుచేసిన క్రీడా మైదానంలో రెడ్ క్రాస్ సొసైటీ కి స్థలం కేటాయించే ప్రతిపాదనలను విరమించాలని వారు జిల్లా కలెక్టర్ తో కోరారు. అంతేగాక కాంగ్రెస్ నాయకుల్లో చిత్తశుద్ధి ఉంటే కళాశాల క్రీడా ప్రాంగణంలో మినీ స్టేడియాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని విద్యార్థులకు, సీనియర్ సిటిజన్ లకు,నిత్యం వాకింగ్ చేసే వందలాది మంది ప్రజలకు ఆటంకం కలిగించే విధంగా ఎటువంటి చర్యలు చేపట్టిన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని వారు జిల్లా కలెక్టర్ తో తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ కి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని భావిస్తే ప్రభుత్వ స్థలాలలో కేటాయించాలే తప్ప విద్యాసంస్థల కోసం భూసేకరణ ద్వారా స్వాధీన పరుచుకున్న భూములలో ఇలా కేటాయించడం జరుగుతుంది అని వారు ప్రశ్నిస్తున్నారు. జూనియర్ కళాశాలకు చెందిన విద్యాసంస్థల గ్రౌండ్ ను కాపాడుకునేందుకు భారతీయ జనతా పార్టీ ఊరుకో దని వారు జిల్లా కలెక్టర్‌తో స్పష్టం చేశారు. ఒకవేళ తమ విన్నపాలను మన్నించకుండా, కళాశాల కు చెందిన సర్వేనెంబర్ ల ప్రకారం భూములను సర్వే చేసి అన్యకాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అందుకు భిన్నంగా ఏకపక్షగా రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు వ్యవహరిస్తే బిజెపి ఉద్యమాలను నిర్వహిచ బోనన్నదని హెచ్చరించారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వ ఏకైక జూనియర్ కళాశాల, విద్యాసంస్థలకు చెందిన గ్రౌండ్ ను కాపాడుకోవడానికి రాజకీయాలకంతితంగా అందరూ కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999